


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# వైఎస్ఆర్ కడప

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


# ఆదునిక సాంకేతిక వైపు రైతులు



## రైతుకు చేరవుతున్న డ్రోన్ టెక్నాలజీ - పెరుగుతున్న డ్రోన్ల కొనుగోళ్లు

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** సాగైనా పంటలపై పురుగుమందులు పిచికారి చేసేందుకు కాలానుగుణంగా రైతులు ఎక్కువగా డ్రోన్లను వినియోగిస్తున్నారు వర్షాకాలం బురద నెలలో పురుగుమందులు పిచికారి చేయాలంటే రైతులు అనేక కష్టాలు పడుతున్నారు గత కొన్ని ఏళ్లుగా డ్రోన్ల వినియోగం రైతులకు అందుబాటులోకి వచ్చింది ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని పది ఎకరాలు ఉన్న సామాన్య రైతు తమ సొంత పనుల కోసండ్రోన్లు కొనుగోలు చేసి పురుగు మందులు నానో ఎరువులను చల్లేస్తాయికి వస్తున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలోనే పురుగుమందులు చల్లేడ్రోన్లు పంట పొలాలపై విహరిస్తున్నాయి ఇప్పుడిప్పుడే డ్రోన్ల ఆవశ్యకత వరి పంట సాగు చేసే రైతులు ఎక్కువగా అందిపుచ్చుకుంటున్నారు ట్రాక్టర్లు బ్యాటరీ పవర్ స్ప్రేర్లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటి వల్ల రైతులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి బురద నేలలో తప్పనిసరిగా పవర్ స్ప్రేయర్లను వినియోగించాల్సిందే ఎక్కువ డోసు మోతాదులో పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు ఆ పురుగు మందులుకండ్లు శరీరంపై పడడం వల్ల రైతులు ఆసుపత్రుల పాలు కావాల్సి వస్తోంది డ్రోన్లతో పంటలపై పురుగుమందులు చల్లేటప్పుడు ఇబ్బందులు తలెత్తడం లేదని రైతులు అంటున్నారు అందుకు అనుగుణంగా పంటల సాగులో పురుగుమందులు లిక్విడ్ రూపంలో ఉన్న రసాయనిక ఎరువులను చల్లెందుకు డ్రోన్లను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వాలు రైతులకు సహకారం అందిస్తున్నాయిఈ ఏడాది పెద్ద ఎత్తున రాయితీతో వ్యవసాయ శాఖ డ్రోన్లను రైతులకు అందించడం జరిగింది 12 లీటర్ల సామర్థ్యం గల డ్రోన్ 4నుంచి



6నిమిషాల లోపే పురుగు మందులు చల్లే సౌలభ్యం రైతులకు డ్రోన్లు అందిస్తున్నాయి ఎక్కువగా బురద నెలలో సాగుయ్యే వరి పంటలో డ్రోన్లతో పురుగుమందులు పిచికారి చేస్తున్నారు రాజుపాళెం మండలం వెలవలి గ్రామానికి చెందిన గ్రాడ్యుయేట్ చదివినవనిపెంట మహబూబ్ బాషా తన సొంత అవసరాల కోసం రూ. 5లక్షలతో డ్రోన్ కొనుగోలు చేశారుతమకున్న 10 ఎకరాల భూమిలో సగైనపంట పొలాలకు పురుగుమందులు నానో ఎరువులను చల్లెందుకు డ్రోన్ ను వినియోగిస్తున్నాడు ఈ రైతు తండ్రి వనిపెంటమాబు హుస్సేన్ పంటలపై పురుగుమందులు చల్లడంలో పడిన ఇబ్బందులు కష్టాలను చూసి డ్రోన్ ను కొనుగోలు చేసినట్లు తెలిపారు పంటలపై పురుగు మందులు పవర్ స్ప్రేయర్‌తో చలేటప్పుడు అవి

# గ్రామాల్లో సుస్థిర... ఆదాయ అభివృద్ధి

**డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**




**కడప - మేజర్‌న్యూస్:** స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో సుస్థిర ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. గురువారం "ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నీటి భద్రత - గ్రామీణాభివృద్ధి" అనే అంశంపై.. కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రైతు సంక్షేమ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర జలశక్తి అభియాన్ శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ లోని విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. కేంద్ర మంత్రుల వీసీ ముగిసిన అనంతరం డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారులు, అనుబంధ శాఖలఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాటర్ షెడ్లు, ఫారం పాండ్లు, మిగతా 2వ పేజీలో

## కడప ఇన్‌ఛార్జి మేయర్‌గా ముంతాజ్ బేగంకు బాధ్యతలు



వార్త 2వ పేజీలో

## ప్రొద్దుటూరులో వైభవంగా సాగుతున్న దసరా ఉత్సవాలు



వార్త 2వ పేజీలో

## సుందర నగరంగా తీర్చిదిద్దుతాం

నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి



4లో

## ఎమ్మెల్యే, నాపై నిందలు వేస్తే ఊరుకోం

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

వార్త 2వ పేజీలో

## ఓట్ల చోరిని అరికట్టాలి.. సంతకాల సేకరణ

వేంపల్లె మేజర్ న్యూస్:



5లో

# జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం కడప కలెక్టరేట్ లోని విసి హాలులో "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్", జీఎస్టీ 2.0 కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి. అన్ని శాఖకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 25 నుంచి అక్టోబర్ 19 వరకు "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్" పై ప్రజల్లో అవగాహన, వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా.. ఈ నెల 25 నుండి 29 వరకు స్వయం సహాయ సంఘాలు, గ్రామ సంఘాలు, గ్రామ/వార్డు సచివాలయం సమావేశాలు, వ్యాపార సంస్థల ద్వారా ఇంటింటికీ వెళ్ళి జీఎస్టీ పన్నుల తగ్గింపుపై మరియు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించే అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 30 నుంచి అక్టోబర్ 6 వరకు వ్యవసాయం, ఇతర వృత్తులవారికి సంబంధించిన రైతుసేవ కేంద్రాల్లో ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ యంత్రాల ప్రదర్శనల ద్వారా తగ్గింపుల ధరల గురించి అవగాహన కల్పించాలన్నారు. అక్టోబర్ 7 నుంచి 13 వరకు మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాకారంలో భాగంగా పాఠశాలలు, కళాశాలల వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. అక్టోబర్ 14 నుంచి 18 వరకు స్మార్ట్ సాకార (ప్రదర్శనలు), అక్టోబర్ 19న నిజమైన దీపావళి కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ముందుగా జాయింట్ కమిషనర్ స్టేట్ టాక్సెస్ జి. సుమతి కొత్త జివిఎస్టీ ప్రకారం వివిధ రంగాల వారీగా జివిఎస్టీ వర్తింపు ఎలా జరుగుతుందనే వివరాలను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, నాపై నిందలు వేస్తే ఊరుకోం

**టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** మేయర్ పదవిని ఉపయోగించి అక్రమాలు చేసిన మేయర్ సురేష్ బాబును చట్ట ప్రకారం పదవి నుంచి తొలగిస్తే, కోర్టులకు వెళుతూ రిట్ పిటిషన్ వేస్తూ, పదవిని కాపాడుకునే ప్రయత్నం చేసినా, కోర్టు ఆయన పిటిషన్లను తిరస్కరించిన ఆయనకు బుద్ధి రాక కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, నాపై లేనిపోని నిందలు వేస్తే ఊరుకునేది లేదని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈరోజు కూడా కోర్టులో అతనిని తొలగించిన దానిమీద వేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించిందని, మైనార్టీ మహిళ డిప్యూటీ మేయర్ గా పనిచేస్తున్న ఆమెను మేయర్ గా చార్జి తీసుకోనివ్వకుండా పదవి కోసం ప్రాకులాడుతూ మాపై నిందల అని ప్రశ్నించారు. కడప నియోజకవర్గం 15 నెలల్లో స్వచ్ఛ కడపగా, క్లీన్ కడపగా అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. దౌర్జన్యాలు, అక్రమాలు, దోబిడీలో లేని కడపగా తయారవుతుందని, మీ హయాంలో ఐదు సంవత్సరాల పాలనలో వ్యాపారస్తులను బెదిరించి, భూ పంచాయితీలు చేసి నువ్వు, మీ మాజీ ఎమ్మెల్యే లక్షల కోట్లు కూడగట్టుకుని దాచుకున్నారని మండిపడ్డారు. బుగ్గ వంక పరిశుభ్రం చేస్తుంటే దానిపైన అవినీతి జరిగిందని, ఉపాధి హామీ నిధులు వాడుతున్నామని అబద్ధాలను నిజాలుగా చెప్పటం మీకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నిజంగా అవినీతి జరిగి ఉంటే నిరూపించాలని, పుక్కిటి పురాణాలు ప్రజలు నమ్మరన్నారు. ఆర్.టి.ఐ ద్వారా వివరాలు తెప్పించుకో, అక్రమాలు జరిగిందని వివరాల ద్వారా తెలిస్తే కంప్లైంట్ ఇచ్చుకోవాలని సూచించారు. ప్రజాసేవ కన్నా మీకు పదవులే ముఖ్యమని, పదవి వ్యామోహంతో ఆరు నెలలుగా కోర్టుల ద్వారా పే ఆర్డర్లు తెచ్చుకుంటూ పదవి కాపాడుకోవాలని చూస్తున్నా నువ్వు మాపై నిందలు వేయడం సూర్యునిపై ఉమ్మి వేయడంలా ఉందని అన్నారు.

# గ్రామాల్లో సుస్థిర ఆదాయ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో ఎన్‌ఆర్‌ఈజీఎస్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న, చేపట్టాల్సిన వివిధ రకాల పనుల పురో గతిపై.. జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన పంటలను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు. అందు కోసం డ్వామా, ఉద్యాన, మండల అభివృద్ధి అధికారులు, అనుబంధ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం లోపు ఒక్క లక్ష ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తేవాలని, అందులో భాగంగా ఈ ఏడాది చివరి నాటికి కనీసం 50 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. డ్వామా, భూగర్భజల శాఖ అధికారుల సహకారంతో నీటి వనరులను పెంపొందిస్తూ.. ప్రణాళిక ప్రకారం వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60% పైగా ఉద్యానసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. పశుసంవర్థక వైపు మళ్లించేందుకు సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

**ఎన్‌ఆర్‌ఈజీఎస్ తో మెండైన అవకాశాలు..**

దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆదాయాన్ని పెంపొందించే ఒక మైలురాయిగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాన్నైనా చేపట్టేందుకు మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. లేబర్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్‌తో పాటు... మన జిల్లాలోని వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. పెట్టుబడి లేకుండానే.. ప్రభుత్వ నిధులతో పండ్లతోటల పెంపకాన్ని విస్తారంగా చేపట్టవచ్చున్నారు. ఆ దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన భద్రత ఎంపీడీవోలు, ఏపివోల పైన ఉందన్నారు. మీటింగులు ఏర్పాటు చేసి సుస్థిర ఆదయనాన్నిచ్చే మార్గాలపై రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, నీటి వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం.. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు ఎన్ ఆర్‌ఈజీఎస్ ద్వారా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. భవిష్య తరాలకు ఉద్యాన సాగు యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇంధన ఉందన్నారు. బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటలను అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా మైక్రో ఇరిగేషన్ ద్వారా పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, భూగర్భ గనుల శాఖ డిడి మురళీధర్, ఇరిగేషన్ అధికారులు, అన్ని మండలాల ఎంపిడివోలు, డ్వామా.ఎపిడీలు, ఏ పివోలు, ఉద్యాన శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను చిన్నచూపు చూస్తున్న కూటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి**



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం వ్యాప్తంగా పండించిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక లభోధిబోమంటున్నారని. రైతులను కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా చిన్నచూపు చూస్తుందని మాజీ ఎమ్మెల్యే, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామి రెడ్డి అన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం క్వింటాల్కు 5వేల రూపాయలను మద్దతు ధరగా ప్రకటించి ఉల్లి పంటను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, గతంలో ఏమన్నా ప్రకృతి విపత్కర పరిస్థితిలో పంట నష్టపోతే క్రాప్ ఇన్సూరెన్స్ అందించామని, ఈరోజు ఏ విధంగా కూడా రైతులను ఆదరించలేకుండా కూటమి ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని గురువారం బద్వేల్ రోడ్డులో గల ఉల్లి రైతులతో ఆయన మాట్లాడి వారి సమస్యలు ఇంకా ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మైదుకూరు మండల ఉపాధ్యక్షులు ఊటుకూరు రఘురామిరెడ్డి ఉన్నారు.

# ఆధునిక సాంకేతికత వైపు రైతులు

(మొదటి పేజీ తరువాయి)

శరీరం కండ్లకు పడినప్పుడు దురదలు ఇతర అనారోగ్య సమస్యలకు గురై మూడు నాలుగు సార్లుఆసుపత్రులకు వెళ్లినట్లు తెలిపారు రిమోట్ ఆధారంగా డ్రోన్ ను ఆపరేట్ చేసి 10 సెంట్లు నుంచి ఎకర పొలం వరకు మ్యాపింగ్ చేసి పురుగుమందులు చల్లుతున్నట్లు తెలిపారు తన పొలం తో పాటు తన పక్కనే ఉన్న ఇతర రైతుల పొలాల్లో ఎకరాకు రూ400 తో డ్రోన్ సహాయంతో పురుగు మందులు పిచికారి చేస్తున్నట్టు తెలిపారు ఇతర స్ప్రేయర్ల కన్నా 12 లీటర్ల నీటిలో తక్కువ మోతాదులో పురుగుమందును ఎకరం పొలం వరకుపురుగుమందును డ్రోన్ తో పిచికారి చేయవచ్చువరి పంట తో పాటు మొక్కజొన్న పత్తి మినుము ఇతర పంటలకు డ్రోన్ సహాయంతో పురుగుమందులు పిచికారి చేసేందుకు డ్రోన్లు అనుకూలంగా మారాయి రాబోయే రోజుల్లో పంట పొలాలపై డ్రోన్లు ఎక్కువగా ఎగిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కడప ఇన్‌ఛార్జి మేయర్‌గా ముంతాజ్ బేగంకు బాధ్యతలు

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ మేయర్‌గా ఉన్న సురేష్ బాబును అవినీతి ఆరోపణలతో ఆ పదవి నుండి తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ స్థానంలో డిప్యూటీ మేయర్ గా ఉన్న ముంతాజ్ బేగం కు ఇంచార్జ్ మేయర్ గా బాధ్యతలు అప్పగిస్తూ గురువారం రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది, ఈమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 41వ డివిజన్ కార్పొరేటర్ గెలిచి డిప్యూటీ మేయర్ ఉన్నారు,

# ప్రొద్దుటూరులో వైభవంగా సాగుతున్న దసరా ఉత్సవాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్టితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజు ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ఉదయం స్వామి మరియు అమ్మ వారికి పంచామృతాభిషేకము కార్యక్రమములు ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం అన్నపూర్ణా దేవి అలంకారం నిర్వహించారు.

**లలితాదేవికి అన్నపూర్ణా దేవి అలంకారం**



స్థానిక పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఉదయం శ్రీ దక్షిణామూర్తి పరివార దేవతా హెూమము, సాయంత్రం సర్వతోభద్ర మండల యంత్రారాధన, రాత్రి లలితాదేవికి అన్నపూర్ణా దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**రామలింగేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారం**




స్థానిక రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామ చంద్రునిచే ప్రతిష్టితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో రెండవ రోజు ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ఉదయం స్వామి మరియు అమ్మ వారికి పంచామృతాభిషేకము కార్యక్రమములు ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం అన్నపూర్ణా దేవి అలంకారం నిర్వహించారు.

**చాముండేశ్వరి అమ్మవారికి కౌమారీ దేవి అలంకారం**



స్థానిక వైఎంఆర్ కాలనీలో వున్న అవధూత దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్య నారాయణ స్వామి ఆలయంలో చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం కౌమారీ దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు నిర్వహించి, సాయంత్రం అమ్మవారికి కౌమారీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**గజలక్ష్మి దేవి అలంకారంలో మహాలక్ష్మి దేవి**

దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం నుండి అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం ఉదయం ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి గజలక్ష్మి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# డిఆర్ఆర్ 75 వరి కొత్త రకం

### 60 క్వింటాళ్లు దిగుబడి ఇచ్చే సామర్థ్యం ఉంది
### సాగుచేసిన రైతు బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు సాగు చేసే వరి పంటలలో డిఆర్ఆర్ 75 కొత్త రకం వంగడాలను తీసుకువచ్చి నారు పోసి వరి పంటనాటారు. మండల పరిధిలోని నేలటూరు గ్రామానికి చెందిన బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి అనే రైతు డిఆర్ఆర్ 75 రకం వరి విత్తనములను రాజేంద్రనగర్ వ్యవసాయ క్షేత్రం నుండి కొత్త వంగడాలను తీసుకువచ్చి 1.90 సెంట్ల పొలంలో వంట సాగు చేశారు. వంట సాగుచేసి 53 రోజులు గడిచినట్లు రైతు తెలిపారు. 60 క్వింటాళ్లు దిగుబడి ఇచ్చే సామర్థ్యం దీనికి ఉంది అని శాస్త్రవేత్తలు తెలిపినట్టు రైతులు తెలిపారు. ఇది అగ్గి తెగులు , మెడ విరుపు తెగులు, దోమ పోటు రాకుండా తట్టుకునే లక్షణాలను కలిగి ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు అని రైతు అన్నారు. రైతు పంట సాగు చేసి 50 రోజులు అవుతుందని, ప్రస్తుతానికి పంట బాగా ఉన్నది రైతు తెలిపారు. దిగుబడి బాగా వస్తుందని ఆశతో పంటను సాగు చేశామని రైతు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. ఏది ఏమైనా కొత్త రకం వరి పంట సాగు చేయడంతో, నేలటూరు గ్రామ రైతులు కాక, చుట్టు పక్కల గ్రామాల రైతులు దిగుబడి ఎలా వస్తుందో అని ఎదురుచూస్తున్నారు.

# క్లీన్, గ్రీన్ ఏపికి కృషి చేయాలి

### ఎస్ డబ్ల్యూపీసి ఇంఛార్జి తెలంగాణ వలి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ బాధ్యతగా క్లీన్ ఏపి, గ్రీన్ ఏపి కోసం కృషి చేయాలని సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్(ఎస్ డబ్ల్యూపీసి)ఇంఛార్జి తెలంగాణ వలి అన్నారు. గురువారం పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి దుకాణం వద్దకు వెళ్లి తడి, పొడి చెత్తను వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం సంబంధిత ఆయా దుకాణదారులకు నోటీసు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ఆయా హాస్పిటల్స్, టీ స్టాల్స్, చికెన్ సెంటర్స్, కూరగాయల విక్రయ దారులు వేస్టేజిని డస్ట్ బిన్‌లో నిల్వచేసి, పంచాయతీ ట్రాక్టర్లో మాత్రమే వేయాలన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా రోడ్లపై వేస్తే చట్టపరమైన చర్యలు, జరిమానా విధిస్తామని నోటిస్ ద్వారా హెచ్చరించారు. అలాగే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# రామనపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మండలంలోని రామనపల్లిలో గురువారం జరిగింది.మండల తహశీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో టీడీపీ నేతలతో కలిసి 21,22,23 షాపుల పరిధిలోని రేషన్ లబ్ధిదారులుకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా అందిస్తున్న బియ్యం పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకొచ్చిందన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా మనకు వచ్చిన సరుకుల వివరాలు తెలుసుకోవచ్చున్నారు.స్మార్ట్ కార్డుల ద్వారా ఎటువంటి అవకతవకలు జరిగేందుకు లేదని దీనిలో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా కుటుంబ సభ్యులు వివరాలు తెలుస్తాయన్నారు.తద్వారా రేషన్ పొందడానికి సులువుగా ఉంటుందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో డీలర్లు,సచివాలయ సిబ్బంది ద్వారా 10573 స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ తాడిగోట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వెల్పుల సుబ్రమణ్యం,అర్ఐ సుబ్బారెడ్డి,వీఆర్వో వేణు,డీలర్ రవి,కత్తి లక్ష్మయ్య,మట్ట మల్లికార్జున,శరభు నరసింహా చారి పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి దీవెనలు అందుకున్న ఎంపీ

### పూర్ణకుంభ కలశంతో ఎంపీ అవినాష్‌రెడ్డిని స్వాగతం పలికిన వేద పండితులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా మహోత్సవాలు నాలుగవ రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం అమ్మవారు పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. వాటిలో భాగంగా ఆర్యవైశ్యుల సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, ఇతర ముఖ్య వైసిపి నాయకులు పాల్గొనగా పూర్ణకుంభ కలశంతో వారిని ఘన స్వాగతం పలికి దుశాల్వా గజమాలతో ఆర్యవైశ్యులు సత్కరించి, కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు పొందారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో నిర్వహిస్తున్నటువంటి దేవి శరన్నవరాత్రుల పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తోందని, ఈ పండుగను పురస్కరించుకుని ప్రతి ఇంటా సుఖశాంతులు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళా మండలి సభ్యులు ఆర్యవైశ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

### స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని రాజా సాహెబ్ పేట గ్రామంలోని గ్రామ అర్యోగ కేంద్రంలో జరిగిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరీష్మ మాట్లాడుతు స్త్రీలు, గర్భవతులు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అలానే కౌన్సిలింగ్ ద్వారా ఆత్మవిశ్వాసం పెంచుకోవాలన్నారు. కుటుంబ ఆరోగ్య నిర్ణయాలలో మహిళ నాయకత్వం వహించాలన్నారు. పరిశుభ్రత, జీవన శైలి వ్యాధుల నివారణ గురించి తెలియజేశారు. అనంతరం చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ ఖాదర్ బాషా మాట్లాడుతు హెచ్ ఐ వి, యస్ టీ ఐ లక్షణాలు, వ్యాపించే మార్గాల నియంత్రణ చర్యలు గురించి తెలిపి ప్రతి ఒక్కరు హెచ్ ఐవి రక్త పరీక్షలు చేయించుకోవాలని అలాగే వారి స్థాయిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. సిబియస్‌లో హెచ్ఐవి రక్త పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నిర్మల, సిహెచ్ఓ - యంఎల్ హెచ్‌పి సంధ్య, ఏఎన్ఎమ్ కళావతి, సిహెచ్ఓలు ఏఎన్ఎమ్‌లు, 104 సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశలు పాల్గొన్నారు.

# మోహినిదేవి అలంకారంలో అమ్మల గన్న అమ్మ




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణ పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో నాలుగవ రోజు అమ్మవారు మోహిని దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఆస్వియుజ శుద్ధ చవితి నాల్గవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజలు, పట్టు వస్త్రాలంకరణ, ధూప దీప నైవేద్యాలు, మహా మంగళహారతి అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు నాలుగవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం మోహిని దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటు వంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిశుభ్రత అందరి బాధ్యత

### మున్సిపల్ కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మున్సిపాలిటీలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాథ్ కార్యక్రమాన్ని ఘనంగా జరిగిందని పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ప్రజలందరూ స్వచ్ఛత కోసం శ్రమదానం కార్యక్రమం నిర్వహించామని అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమని అన్నారు. అందరు కలిసి గంటపాటు మున్సిపల్ కార్యాలయ ప్రాంతాలను శుభ్రం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలతోపాటు మెప్మా సిబ్బంది ఆర్పీలు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు మున్సిపల్ సిబ్బంది ఇతర సచివాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా నేషనల్ సంఘంలో ఆర్యవైశ్యులకు పదవులు

### రాష్ట్రఉపాధ్యక్షుడిగా కొలిశెట్టి పవన్, జిల్లాఅధ్యక్షునిగా యల్లనూరు నాగార్జున



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన కొలిశెట్టి పవన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, కడప జిల్లా అధ్యక్షునిగా ఎల్లనూరు నాగార్జునను హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ షేక్ హాజీ నియమించినట్లు గురువారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పదవిలో నియమించినందుకు కొలిశెట్టి పవన్ కుమార్, యల్లనూరు నాగార్జున హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ షేక్ హాజీకి ధన్యవాదాలు తెలిపారు. మాపై నమ్మకముతో ఉన్నత పదవులలో నియమించి నందుకు తమ వంతు బాధ్యతగా ప్రజలకు సేవలు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుకొలిశెట్టి పవన్ కుమార్, కడప జిల్లా అధ్యక్షుడు యల్లనూరు నాగార్జున తెలిపారు. నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా షేక్ హాజీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్మన్ భాష శిక్షణ ద్వారా అంతర్జాతీయ అవకాశాలు

### నర్సింగ్ విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్
### నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్, (ఏపీఎస్ఎస్‌డిసి) సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ



**కడప, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ ఎస్ డిసి) ఆధ్వర్యంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న జర్మన్ భాష శిక్షణకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తోంది, ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ కడప ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రత్యక్షంగా కలసి ముచ్చటించారు, జర్మన్ భాష ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు వివరించారు, జర్మన్ లాంగ్వేజ్ సర్టిఫికేషన్ ఉన్నవారికి జర్మనీతో పాటు యూరప్ దేశాల్లో అధిక జీతాలతో గౌరవప్రదమైన ఉద్యోగాలు లభిస్తున్నాయి. విద్యార్థులు ఈ శిక్షణను అవకాశంగా మార్చుకుని తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో కెరీర్ నిర్మించుకోవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులతో పాటు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# కూటం ప్రభుత్వం నూతనంగా ప్రారంభించి స్మార్ట్ రేషన్ కార్డ్సను పంపిణీ

## తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్? కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని చౌకబియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారులకు సాంకేతిక హంగులతో స్మార్ట్ కార్డులు అందించడం జరుగుతుందని తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారంపులివెందుల మున్సిపాలిటీలోని ఎర్రగుడిపాలెం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నందు స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ రైస్ కార్డులను ఏటీఎం కార్డు తరహాలో జేబులో ఇమిడి పోయే విధంగా తయారు చేశారు. ఈ స్మార్ట్ కార్డులపై ఒకవైపు రాజముద్రతో పాటు లబ్ధిదారు ఫోటో ఉండే విధంగా రూపొందించారు.స్మార్ట్ రేషన్ కార్డ్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని గతంలో మాదిరి రేషన్ కార్డ్ ల మీద ఏ ఒక్క నాయకుడు ఫోటోలు లేకుండా పంపిణీ చేశాము, రాష్ట్ర ప్రభుత్వం గతంలో లేనివారికి కూడా కొత్తగా పెళ్లయిన వారికి నూతనంగా కార్డులు పంపిణీ చేయడం జరిగింది.స్మార్ట్ రేషన్ కార్డుల్లో కొంతమందికి ఇంకా కొన్ని పొరపాట్లు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చింది, దీనిపైన లోతైన అధ్యాయం చేస్తే గతంలో మేము రెండు సార్లు అవకాశం కల్పించాం ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోమని అయినప్పటికీ మరేమన్నా మార్పులు చేర్పులు చేయించుకోవాల్సిన వారు ఉంటే అక్టోబర్ 31 వ తారీఖు వరుకు మీరు ఆ మార్పులు చేయించుకోవచ్చు, ఆ కార్డులను ఉచితంగా మార్చి జోగిరెడ్డి మారెడ్డి జోగిరెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ మాజీ టీడీపీ అధ్యక్షుడు మద్దరి వెంకట్రామిరెడ్డి ,రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష,పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్,ఎర్రగుడి పాలెం టీడీపీ నాయకులు రామాంజనేయులు,రహంతుల్లా మునయ్య, శివాంజినేయులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పాలకొండలో కమిషనర్ నేతృత్వంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం




**రిమ్స్ కడప మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్ – ఏక్ గంట – ఏక్ సత్" నినాదంతో గురువారం కమిషనర్ మనోజ్ రెడ్డి పాలకొండలో మాస్ క్లీనింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ అధికారులు, విద్యార్థులు కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. కమిషనర్ వారి తో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమం అనంతరం కమిషనర్ చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "ప్రతి ఒక్కరూ ఒక్క రోజు, ఒక్క గంట సమయం కేటాయిస్తే, మన పరిసరాలు శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతాయి," అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి చిన్న కృషి కూడా చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ, నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని కమిషనర్ మనోజ్ రెడ్డి తెలిపారు.

## 16వ డివిజన్‌లో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి గురువారం ఉదయం సౌత్ జోన్ పరిధిలోని 16వ డివిజన్‌లో పర్యటించారు. తన పర్యటనలో భాగంగా ఆయన బి.యస్. తండా ప్రాంతాన్ని సందర్శించారు.పరిసరాలలో శుభ్రత పరిస్థితులు, చెత్త సేకరణ, మరియు కాలువల నిర్వహణపై ప్రత్యక్షంగా పరిశీలన చేశారు. అక్కడ స్థానిక ప్రజలతో మమేకమై వారితో మాట్లాడారు. ప్రతి రోజు చెత్త సేకరణ జరుగుతోందా? కాలువలు సకాలంలో శుభ్రం చేస్తారా? అనే విషయాలపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు శానిటరీ సెక్రటరీకి తగిన ఆదేశాలు జారీ చేశారు.నగర పరిశుభ్రతపై నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందని, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ మనోజ్ రెడ్డి ఆశాబావం వ్యక్తం చేశారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం దేవి శరన్నవరాత్రుల ను పురస్కరి ంచుకొని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్ర నామార్చన ప్రత్యేక అలంకరణ మంగళ హారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాత్యాయనీ దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవ రాత్రులఉత్సవాలు గురువారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కాత్యాయుని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

# అమ్మవారి సన్నిధిలో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరికి ఘన సన్మానం

### శ్రీ వాసవి అమ్మవారిని దర్శించుకున్న మంచూరుసూర్యనారాయణ రెడ్డి

### డిసిసి బ్యాంక్ చైర్మన్ కిఘన స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు..కమిటీ సభ్యులు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని స్థానిక అమ్మవారిశాల నందు దసరా శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా గురువారం డిసిసి బ్యాంక్ చైర్మన్ మ%శీ%చురు సూర్యనారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తో పాటు పలువురు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనుమర్ల పూటి ప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజా తో పాటు పలువురు కమిటీ సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి వాసవి మాత సన్నిధిలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు కార్యదర్శి ఉరిమి శ్రీనివాసులు అనంతరం శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కనుమర్లపూడి ప్రసాద్ ఉపాధ్యక్షులు మాలపాటి వెంకటేశ్వరరావు దర్శి సుబ్బరాజా యాదాలకృష్ణమూర్తి దిండుకుర్తి సుబ్బరాయుడు గుబ్బవెంకటసుబ్బయ్య. చిన్ని నరసింహారావు భూపాలం నాగరాజా జూటూరు రవి జూటూరు లక్ష్మీనారాయణ. దేవతి వెంకట సుబ్బారావు కొండపల్లి సాయి కుమార్ కండక్టర్ వెంకటసుబ్బయ్య .చెంచు రెడ్డి తో పాటు యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు, అనంతరం సూర్యనారాయణ రెడ్డి కడప జిల్లా లోని ఆర్యవైశ్యులు మరియు ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు

# పులివెందులలో భక్తున్ని ఆవహించిన శ్రీ అంకాలమ్మ తల్లి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల లో వెలసిన శ్రీ అంకాలమ్మ దేవస్థానం లో బుధవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో ఒక అద్భుతం జరిగింది. ఇక్కడ కొలువైన అమ్మవారిని దర్శించుకోవడానికి పుట్టపర్తి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన గణేష్ నాయక్ తన స్నేహితులైన ఆదిత్య, అరవింద్ లతో బుధవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో పులివెందులలోని శ్రీ అంకాలమ్మ దేవస్థానానికి వచ్చారు. గణేష్ నాయక్ అమ్మవారి ఆలయం లోకి ప్రవేశించి దర్శించుకుంటున్న సమయంలో అమ్మవారు ఆయనకు పూనారు. ఈ సందర్భంగా దాదాపుగా ఒకటిన్నర నిమిషం పాటు అమ్మవారిని చూస్తూ ఆయన ఊగిపోయారు. ఆయన స్నేహితులు అతనిని పడిపోకుండా పట్టుకున్నారు. అక్కడే ఉన్న ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, ఈవో వెంకటరమణ, బలిజ సంఘం నేత కడియాల లక్ష్మీనారాయణ దృశ్యాన్ని చూసి ఆలయ ప్రధాన అర్చకులు రాళ్ల సురేష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. అర్చకులు హారతి ఇచ్చి నుదుటన బొట్టు పెట్టడంతో అప్పటికి గణేష్ శాంతించారు. కాగా ముదిగుబ్బ కు చెందిన గణేష్ నాయక్ పులివెందులలోని భాకరాపురంలో గల దినేష్ హాస్పిటల్ నందు రేడియాలజిస్ట్ గా పని చేస్తున్నారు. భాకరాపురంలో ఆయన నివాసం ఉంటున్నారు. వారి మిత్రులు పులివెందుల నీవాసులే. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

# కాత్యాయని దేవి అలంకారములో భక్తులకు దర్శన మిచ్చిన ఈశ్వరి దేవి

నవరాత్రి సందర్భంగా ప్రత్యేక హెూమాది కార్యక్రమాలు

పీఠాధిపతులు సుబ్బరాయుడు స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేలు పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డు నందు గల జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నందు గురువారం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారు. శ్రీ కాత్యాయని దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చినది . సూర్యోదయ పూర్వమునుండే గణపతి పూజ . పంచామృతాభిషేకం. కుంకుమార్చన. నవగ్రహ శాంతి హెూమము . అలాగే శ్రీ కాత్యాయనీ దేవి హెూమ కైకర్యములు జరిగినవి .ఈ కార్యక్రమము లన్నియు ఆశ్రమ పీఠాధిపతులు. శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో జరిగిన వి. భక్తులు ఉదయము నుండే అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజ. పంచామృత అభిషేకము. కుంకుమార్చన .నవగ్రహ పూజ . ప్రత్యేకముగా నవరాత్రుల సందర్భంగా శ్రీ కాత్యాయనీ దేవి అమ్మవారి హెూమము కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భక్తి భావముతో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు అనంతరము భక్తులందరికీ ఆశ్రమ కమిటీ సభ్యులు కమ్మర వెంకటరాజేష్ గోవిం దీన్నే చిన్న బ్రహ్మయ్య చారి సి వి నాగేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు తీర్థ ప్రసాదములు అందజేశారు.. ఈరోజు ప్రత్యేక ఉభయ దాతలుగా బెస్తమల్ల సునీల్ కుమార్ శ్రేష్టి వీరి శ్రీమతి నాగధరణ కుమార్తె నివేదిత కుమారుడు దత్త జీవన్ అలాగే కర్ణాటకం భాస్కర్ రెడ్డి వీరి శ్రీమతి రమాదేవి కుమార్తె. తేజ రెడ్డి కుమారుడు నిఖిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించిరి. అనంతరము ప్రత్యేక ఉబయదాతలకు భక్త బృందానికి ఆశ్రమ కమిటీ నిర్వాహకులు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని అందించారు.

# బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

డాక్టర్ బి.మల్లేష్ ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ ను రిజిస్ట్రేషన్ తప్పనిసరిగాచేసుకోవాలిఅని డాక్టర్ బి.మల్లేష్ బద్వేల్ ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు.బద్వేల్ మండలం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ ఏర్పాటుచేసిన శ్రమదానం క్రింద బాలుర ఉన్నత పాఠశాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు స్వచ్ఛతే కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్ పాల్గొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వ ఉండకుండా చూసుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన దోమలు మరియు నీటి ద్వారా వచ్చు అంటువ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా మరియు నీళ్ల విరోచనాలు టైఫాయిడ్ జ్వరాలు నివారించవచ్చునని పేర్కొనడమైనది ఆనంతరము, స్థానిక సత్యదేవ్ ప్రైవేట్ హాస్పిటల్ నందు సందర్శించి పరిశీలించడమైనది అనంతము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోట్టి గారి పల్లె నందు సబ్ డిస్టిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిపి పి.సి.పి ఎన్ డి టీ యాక్ట్ పై సిబ్బందికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడం అయినది ఆడైనా మగైనా ఇద్దరు సమానులని లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ నందు జరిగినట్లయితే ప్రోత్సహించిన వారికి మరియు లింగ నిర్ధారణ తెలియజేసిన డాక్టర్లకు జరుమను విధించబడునని,పై అధికారులకు తెలియజేసి సరైన సమయంలో సరైన చర్యలు తీసుకొనబడునని వివరించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టి నరసింహారెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి,,కె వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములయ్య జనార్ధన వెంకటసుబ్బయ్య మరియు ఏ ఎన్ యం లు ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# ఓట్ల చోరిని అరికట్టాలి.. సంతకాల సేకరణ

– ప్రజాస్వామ్యం అపహాస్యం – ఎన్నికల కమిషన్ కీలుబొమ్మ

– దొంగ ఓట్లు చేర్పించడం పరిపాటిగా మారింది – తులసిరెడ్డి, దృవకుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేసే ఓట్ల చోరిని, ఓటర్ల జాబితా అవకతవకలని అరికట్టాలని కాంగ్రెస్ నేతలు డా.ఎన్ తులసిరెడ్డి, దృవకుమార్ రెడ్డి లు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. సమాజం సక్రమంగా నడవాలంటే ఏదో ఒక వ్యవస్థ అవసరమన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ దేశానికి అనుకూలమని, దీనికి ఎన్నికలు ప్రాణవాయువని వెల్లడించారు. అయితే ఓటర్ల జాబితా తప్పుల తడకగా తయారైందని, డబ్బు పంపిణీ, సైక్లింగ్, రిగ్గింగ్, దొంగ ఓట్లు పరిపాటైందని మండిపడ్డారు. దీంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపికీ అనుకూలం లేని చోట్ల వ్యతిరేకంగా, అనుకూలం ఉన్న చోట్ల భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పించడం సాధారణమైందన్నారు. దీనికి నిదర్శనం బీహార్ లో ఓట్లు పడవన్న బూతుల నుంచి 65 లక్షల మంది ఓటర్లను, జాబితాలో తొలగించారన్నారు. ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని అభిప్రాయపడ్డారు. వీటిపై దృష్టి సారించేందుకు సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఈనెల 15 నుండి వచ్చే నెల 15 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి

డాక్టర్ మల్లేష్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మహిళల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ మల్లేష్ తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నయ్యగారిపల్లె పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా అందించే ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సల ప్రాముఖ్యతను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ డి.సుమధుర, అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు, సీపీడీఓ, హెల్త్ సూపర్ వైజర్స్, ఐ డి ఎస్ పి సూపెర్వేజర్, ఏ యన్ ఎం లు, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# ఇంటిని వదిలి ఊర్లకు వెళ్ళే ప్రజలకు డిఎస్పీ సూచనలు

## డీఎస్పీ మురళి నాయక్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా ఇంటిని వదిలి ఊర్లకు వెళ్ళే పులివెందుల నియోజకవర్గ ప్రజలకు డిఎస్పీ మురళి నాయక్ సూచనలు సలహాలు తప్పనిసరిగా పాటించాలని తెలియ జేశారు ఈ సందర్భంగా ఆయన పలు జాగ్రత్త విషయాలను తెలియ జేస్తూ బలమైన తాళాలు వాడండి ఇంటి ప్రధాన తలుపులు, వెనుక తలుపులు, బాల్కనీలకు బలమైన తాళాలు వేసి భద్రపరచండి,. విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దు నగలు, నగదు, ముఖ్యమైన పత్రాలను బ్యాంక్ లాకర్‌లో భద్రపరచండి, ఇంటి గేట్లకు బయట తాళాలు వేయవద్దు లోపల తాళం వేసుకోవడం మంచిది,.సి సి . కెమెరాలు అమర్చండి మీ ఇంటి ముందు ద్వారం, వెనుక ద్వారం, మరియు రెండు ప్రక్కల భాగాల్లో హై రిజల్యూషన్ కెమెరాలు అమర్చండి. ఇంటి చుట్టూ కవరేజ్ వచ్చేలా ఉండాలి. వీటిని మీ మొబైల్ ఫోన్‌కి కనెక్ట్ చేసి, మీరు ఎక్కడ ఉన్నా పర్యవేక్షించగలగాలి. అదనంగా అలార్మ్ సిస్టమ్స్ మరియు సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం మంచిది, ఎన్ హెచ్ ఎం ఎస్ సేవను వినియోగించండి ఇల్లు ఖాళీ చేసి వెళ్ళే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లాక్డు హౌస్ మోనిటరింగ్ సిస్టం ఎల్ హెచ్ ఎం ఎస్ కోసం కోసం నమోదు చేసుకోండి. పోలీసులు వివిధ సమయాల్లో పర్యవేక్షణ చేస్తారు ు ఇది ఉచిత పౌర సేవ,. అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండండి మీ వీధిలో లేదా ఇంటి దగ్గర పరిచయం లేని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని అనిపిస్తే వెంటనే ఫోటో తీసి పోలీస్ స్టేషన్ కి 100 కి డయల్ చేసి ఫిర్యాదు చేయవలెనని పలు సూచనలు సలహాలు అందించారు.

# వేరు వేరుగా దీన్ దయాల్ జయంతి వేడుకలు





**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక బిజెపి నేతలు వేరు వేరుగా పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. గురువారం ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం, జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు పి.సుష్మా తన నివాస గృహంలో పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకాత్మ మానవత వాదం సిద్ధాంతాలను రచించి, దేశానికి ఎనలేని సేవలు చేశారని పండిట్ దీన్ దయాల్ ని కొనియాడారు. అలాగే అంత్యోదయే స్ఫూర్తిగా నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన కృషి ఎనలేనిదని, దీని స్ఫూర్తితో ప్రధాని మోడీ దేశ ప్రజలకు సూపరి పాలన అందిస్తున్నట్లు తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, జీఎస్టీ సంస్కరణలు తదితర వాటితో దేశాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛహిత సేవతో ఆరోగ్యమైన సమాజం నిర్మిద్దాం

## ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వచ్ఛత హి సేవ 2025 లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" కార్యక్రమాన్ని పులివెందుల మునిసిపాలిటీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మునిసిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో స్థానిక రాణి తోపు నందు మహిళ లకు స్వచ్ఛ రంగోలి కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ హిత సేవ" అనేది పరిసరాల పరిశుభ్రతను ప్రోత్సహించే ఒక కార్యక్రమం అని,వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ అవగాహన కల్పించడం ద్వారా స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకోవాలని, పరిసరాల శుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా ఇందులో భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం నిర్వహించడం




జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛత ర్యాలీ, మరియు శ్రమదానం చేశారు. ఇందులో కౌన్సిలర్లు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# షాహినాజ్ బేగంకు డాక్టరేట్ ప్రధానం చేసిన వై.వి.యూ



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం అప్లైడ్ మ్యాథమెటిక్స్ స్కాలర్ వి.షాహినాజ్ బేగం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈమె ఆ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో "నానో ఫ్లూయిడ్ ల ఉష్ణ ప్రసరణ ఉష్ణ బదిలీపై స్నిగ్ధత, క్రియాశీలత శక్తి ప్రభావం" అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్టు వై వి యూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు తెలిపారు. ఈమె రాసిన ఐదు పరిశోధన పత్రాలు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ కేర్ లిస్టులో ప్రచురితమయ్యాయి. స్కాలర్ షాహినాజ్ బేగం ను ఈ సందర్భంగా వై వి యు వి సి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ అభినందించారు..

# దసరా సెలవులలో తరగతులు నిర్వహిస్తే ప్రత్యక్ష ఆందోళన చేపడుతాం

### ప్రభుత్వ అనుమతులు పాటించినటు వంటి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### బద్వేల్,గోపవరం ఎంఈఓ లకు వినతి పత్రం ఇచ్చిన డివైఎఫ్ఐ నాయకత్వం. - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాల ల యాజమాన్యం దసరా సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు గురువారం బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గోపవరం విద్యాశాఖ అధికారి గారికి అలాగే బద్వేల్ మండల విద్యాశాఖ అధికారి గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... ఈనెల 21 తేదీ నుండి అక్టోబర్ 2.వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వడం జరిగింది రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు దసరా హాలిడేస్ ఇవ్వడం జరిగింది అలాగే కడప జిల్లా విద్యాశాఖ అధికారి కూడా దసరా సెలవులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది అయితే బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అధికారులు ఇచ్చినటువంటి ఆదేశాలను తుంగలోకి తొక్కి వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ యధావిధిగా దసరా సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్నారని అలాంటి వారి పైన జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఒకపక్క జిల్లా విద్యాశాఖ అధికారి దసరా సెలవులలో తరగతులు నిర్వహిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం తరగతులు నిర్వహించడం దారుణమన్నారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి బద్వేల్




ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు స్పెషల్ క్లాసులు పేరుతో పాఠశాలలో నడుపుతున్నటువంటి పాఠశాలలో గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు పాటించినటువంటి ప్రైవేట్ స్కూల్స్ పర్మిషన్ రద్దు చేయాలని వారు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యం ఆలోచించి ప్రభుత్వ ఆదేశాలు పాటించి పిల్లలకు దసరా హాలిడేస్ ఇవ్వాలని లేకపోతే డివైఎఫ్ఐ మరియు కొన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి పట్టణ నాయకులు నరసింహ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలలో బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మలలి రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు అనకాపల్లి ఎంపీలి సీ ఎం రమేష్ తో కలిసి హాజరయ్యిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి లు వధూవరులు శ్రీజ, దుర్గా హరిహర సాయి పవన్ కుమార్‌లకు పుష్పగుచ్ఛం లిఅందించి శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివాహ వేడుకలకు హాజరైన కూటమి నాయకులతో కలిసి పలు రాజకీయ విషయాలను చర్చిస్తూ వివాహ వేడుకల్లో గడిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి రామానాయుడు వివాహ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ స్కాలర్ అర్జున్‌కు వై వి యు డాక్టరేట్

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ స్కాలర్ అర్జున్ కురువ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈయన ఆ శాఖ ప్రొఫెసర్ సి నాగరాజు పర్యవేక్షణలో " హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ ఫర్ సెంటిమెంట్ అనాలసిస్ యూజింగ్ టెక్స్ట్ అండ్ ఎమోజిస్ " అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్టు వై వి యూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు తెలిపారు. అర్జున్ రాసిన పరిశోధన పత్రాలు ఎస్ సి ఐ, స్కోపస్ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. అలానే నెట్, సెట్ అర్హతను సాధించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లోని సెయింట్ జాన్స్ ఇంజ నీరింగ్ టెక్నాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. డాక్టరేట్ అందుకున్న అర్జున్ ను ఈ సందర్భంగా వై వి యు వి సి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి అభినందించారు...



# హైస్కూల్లను ప్లస్ గానే కొనసాగించాలి

### - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తికి విన్నపం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని 294 హైస్కూల్లను యధావిధిగా ప్లస్ పాఠశాలలుగానే కొనసాగించాలని, అందుకు కృషి చేయాలని పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తిని, పిజీటీ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు విన్నవించారు. ఆ మేరకు ఎమ్మెల్సీని కలిసి ఆయా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈ విషయంపై సానుకూలంగా ఉన్నామని, సంబంధిత ఫైల్ ని ఎడ్యుకేషన్ సెక్రటరీ పెట్టినట్లు తెలిపారు. అలాగే శాసన మండలి సమావేశాల్లో కూడా ఈ అంశాలపై ప్రసావిస్తామన్నారు. వీటితో పాటు ఆయా ప్రతిపాదనలు, ఖాళీ గా ఉన్న పోస్టుల భర్తీని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారన్నారు.

# దళితుల భూములను ఆక్రమించే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### పాపిరెడ్డి పల్లె దగ్గర యంత్రాలతో చదును చేసిన ప్రాంతంలో పర్యటించిన సిపిఎం బృంద

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామం, పలుగురాళ్లపల్లె పార్ట్ ఫోర్ రెవెన్యూ పొలం 264 సర్వేనెంబర్ నందు మూడు రోజుల క్రితం భూ కబ్జాదారులు యంత్రాలతో చదును చేసి భూమిని ఆక్రమించే ప్రయత్నం చేసిన భూమిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండల కమిటీ పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ మాట్లాడుతూ. 264 సర్వే నెంబర్లో గతంలో పాపిరెడ్డి పల్లె ఎస్సీ, బీసీ, కుటుంబాలకు అసైన్మెంట్ కమిటీ నందు పట్టాలు మంజూరు చేసి ఉన్నారని వాటిని సర్వే చేసి చూపకపోవడంతో లబ్ధిదారులు భూముల్లోకి వెళ్లలేకపోయారని దీన్ని అదునుగా చూసుకొని రాజకీయ పలుకుబడి కలిగిన వారు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని మూడు సంవత్సరాల క్రితం ఇదే పద్ధతుల్లో ఆక్రమించే ప్రయత్నం చేస్తే సిపిఎం పార్టీగా అప్పుడు అడ్డుకున్నామని తిరిగి ఇప్పుడు దాదాపు 100ఎకరాలకు పైబడి పేదలకు దక్కాల్సిన భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. రెండు రోజుల క్రితం యంత్రాలను పోలీస్ స్టేషన్ కు



తీసుకువచ్చారని వాటిని సీజ్ చేసి అక్రమదారులపై ల్యాండ్ గ్రాబలింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఉన్నతాధికారులు అర్హులైన పేదలకు భూములను సర్వే చేసి చూపించాలని లేనిపక్షంలో పేదలతో భూపారాటం నిర్వహించి భూములు పంచుతామని వారు హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల కమిటీ సభ్యులు గోవిందస్వామి, రెబ్బా నర్సింహులు నాయకులు గురు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే వైద్యం లేకుంటే చోద్యం

-సుగాలి బిడికి తాండా పశుపాలకుల ఆందోళన. - వైద్య సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి - ఒకే డాక్టర్ రెండు చోట్ల విధులతో అందుబాటులో ఉండరు. - ఉన్న సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానం. - వ్యాక్సిన్ కోసం నెల రోజులుగా ఎదురు చూపులు.

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** మండలంలోని కొలుముల పంచాయతీ పరిధిలోని సుగాలి బిడికి తాండా గ్రామంలో పశుపాలకులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.గ్రామంలో సుమారు 1000 నుంచి 1500 వరకు పశువులు (ఆవులు, బర్రెలు) ఉన్నాయని వీటితో పాటు మేకలు,గొర్రెలు కూడా ఉన్నాయని స్థానికులు తెలిపారు.వీటికి వ్యాధులు వచ్చినప్పుడు సమీపంలోని ప్రభుత్వ పశువుల వైద్యశాల సేవలు అందుబాటులో ఉండవని అందుబాటులో వైద్యుల లభ్యత లేకపోవడంతో పాటు అవసరమైన మందులు స్టాక్ లేకపోవడం,సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తించడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### కడప నుంచి మందులు తెచ్చుకుంటున్న రైతులు

పశువులకు వ్యాదులు వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే మందులు లేవనడంతో కడప వెళ్లి మా స్వంత ఖర్చులతో మందులు తెచ్చుకుంటూ చికిత్స చేయించుకోవాల్సి వస్తోందని ఓ పశుపాలకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మందులు తెచ్చుకున్నా కూడా సరిగా స్పందించడం లేదని అంతే కాకుండా డబ్బులు ఇస్తేనే వైద్యం చేస్తారు లేదంటే రోజుల తరబడి ఎదురు చూస్తున్నామని తమ సమస్యలపై అధికారులు స్పందించకుండా ఏడాదిగా అదే మాటలు చెబుతున్నారని వాపోతున్నారు.

### వ్యాక్సిన్ల కొరత గతేడాది పశు మరణాలు

వర్షాకాలంలో ఎక్కువగా గాలికుంటు వంటి వ్యాధులు సోకుతాయని,పశువులకు కాళ్లకు,నోటికి పుండ్లు ఏర్పడుతున్నాయని పాడి రైతులు తెలిపారు.మేత తినలేని పరిస్థితికి వస్తున్నా వ్యాక్సిన్లు అందుబాటులో లేవని ఆరోపించారు.నెల రోజులుగా వ్యాక్సిన్ కోసం తిరుగుతున్నాం. స్టాక్ రాలేదని అనడంతో మేము చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గత ఏడాది ఈ నిర్లక్ష్యం వల్ల 15-20 పశువులు చనిపోయాయి" అని బాధితులు తెలిపారు.

### ప్రభుత్వ పథకాల అమలు లేని గతి

పశుగ్రామీణ అభివృద్ధి సంస్థ (ఆర్ జి డి ఎం ఎస్) ద్వారా పలు పథకాలు ఉన్నా అవి క్షేత్ర స్థాయిలో అమలవడం లేదని రైతులు వాపోతున్నారు. మొబైల్ వెటరినరీ యూనిట్లు ఉన్నా ఆ సిబ్బంది గ్రామాల్లోకి రావడం లేదని అన్నారు.ఈ సమస్యలపై పశుసంవర్ధక శాఖ, జిల్లా వేటర్నరీ అధికారులు, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వ్యాక్సిన్లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చెట్లను నాటుతూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచు కుందాం

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బాషా బిగ్ బాస్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన శ్రమదాన్ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటుతూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఈ కార్యక్రమాన్ని గురువారం మన బద్వేల్ 23 వార్డ్ సీమాంక్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మాజీ షేక్ మహబూబ్ బాషా బిగ్ బాస్ ఆధ్వర్యంలో చెట్లను నాటే కార్యక్రమంలో నేను సైతం పాల్గొని చెట్లను నాటడం జరిగింది . తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే తరాలకు పరిశుభ్రమైన సహజవాయువుల అందించే కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటించి కార్యక్రమం చేపట్టడం అన్నారు ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలో చెట్లను నాటి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు టిఆర్పి భాష యువ నాయకుడు హబీబ్ శ్రీకాంత్ జేటి తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## డైమండ్ డెకాయిట్ షూటింగ్ సీమలో చేయడం ఆనందకరం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** డైమండ్ డెకాయిట్ షూటింగ్ రాయలసీమలో చేయడం ఆనందకరమని సినీ హబ్ అధినేత బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, అమీర్ థియేటర్ అధినేత బేపారి జాకీర్ అహ్మద్ తెలిపారు. స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని సినీ హబ్ థియేటర్ నందు గురువారం వారి చేతుల మీదుగా నూతన సినిమా డైమండ్ డెకాయిట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా వాసిగా ఉండి కడప జిల్లాలో 50 పైగా లొకేషన్ లో సినిమా తీయడం మంచి శుభ పరిణామం మీలాంటి యువత ముందుకు వచ్చి సినిమా రంగానికి రాయలసీమ లోనే సినిమా షూటింగ్ చేయడం మన ఆంధ్రప్రదేశ్ లో కూడా సినిమా రంగాం అభివృద్ధి చెందడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ డైమండ్ డెకాయిట్ సినిమా హీరో పార్థు గోపాల్ గతంలో కూడా శ్రీమంతుడు సినిమాలో కూడా నటించి చిన్న చిన్న క్యారెక్టర్ల నుండి ప్రస్తుతం పూర్తి సినిమాలో హీరోగా నటించడం కడప జిల్లా వాసిగా ఉండటం కడప జిల్లా గండికోటలో సినిమా తీయడం వల్ల కడప జిల్లా అభివృద్ధికి సినిమా పరంగా ప్రభుత్వం తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సినీ హీరో పార్థు గోపాల్, దర్శకులు సూర్య జి యాదవ్ ఇరువురు మాట్లాడుతూ రెండు సంవత్సరాల శ్రమ ఫలితంగా ఈ దినం కడప జిల్లా వాసిగా సినిమా తీయడం చాలా సంతోషంగా ఉందని కడప జిల్లా గతంలో జిల్లా వాసి అయిన బిఎన్ రెడ్డి సినిమా రంగానికి ఆయన కృషి చాలా ఉంది అని తెలిపారు డైమండ్ డెకాయిట్ మంచి లొకేషన్ లలో అద్భుతంగా సినిమా తీయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అయూబ్ ఖాన్, గంగా ప్రసాద్, ఓబులేసు, నారాయణ, ఫరాన్ పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు పిరమిడ్ ధ్యాన కేంద్రం లో ధ్యాన దసరా ఉత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణ సమీపంలోని పోట్లదుర్తి గ్రామ పిరమిడ్ నగర్ లోని పిరమిడ్ ధ్యాన కేంద్రం నందు ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు మూడు రోజులు ధ్యాన దసరా ఉత్సవాలు నిర్వహిస్తు న్నామని ధ్యాన కేంద్రం అధ్యక్షురాలు కాకుమాని ప్రతిషా తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు ఈ విషయమై కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మూడు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 6 నుండి 8 వరకు సాయం యొక్క సంగీత ధ్యానం 8 నుండి 8:30 వరకు బ్రహ్మర్శ పత్రీజీ సందేశాలు 10 నుండి 11:30 వరకు అతిధుల పరిచయం సాంస్కృతిక కార్యక్రమాలు పిరమిడ్ మాస్టర్ల సందేశాలు 1:30 నుండి 3 వరకు సంగీత నాద ధ్యానం మూడు నుండి ఏడు గంటల వరకు అతిధుల సందేశాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన కేంద్రం అధ్యక్షురాలు పరిణిత పత్రి, ఆమె భర్త శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని వివరించారు. ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధ్యాన కేంద్రం కోశాధికారి ప్రభ అనిల్ కుమార్ జాయింట్ ట్రెజరర్ జయలక్ష్మి సృజనా దేవి పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ లో గురువారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణ్ ఇంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కళాశాలలో చేరిన నూతన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ మూడు సంవత్సరాల సుదీర్ఘ విద్యా కాలంలో బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల యొక్క ఆశ లను, ఆశయాలను నెరవేర్చే దిశగా అందరూ ముందుండాలని ఆ విధంగా భవిష్యత్తును రూపకల్పన చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఏవో రాజు, అధ్యాపకులు, అధ్యాపకేత్ర బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్‌ను ప్రజలు వినియోగించుకోవాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ ను ప్రజలు వినియోగించుకోవాలని ఉపజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత, మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని శ్రీరాములపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్త్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్" శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు రెండు వారాలపాటు జరుగుతాయని, మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు ఎవనగా మహిళ ల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాల నుస్వ శక్తి చేయడం,కార్యక్రమం యొక్క లాభాలు అని వివరించారు. మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని, తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు,మహిళా శక్తి సమాజ శక్తి కి పునాది అవుతుందని తెలిపారు. తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్తు,స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం, ఆరోగ్య అవగాహన సమాజాభివృద్ధి, ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం,ఆరోగ్యవంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారం ఈ కార్యక్రమం యొక్క నినాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల స్పెషలిటీ వైద్య చికిత్సలు చేస్తున్నామని, రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను, మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్సలను చేయడం, గర్భవతులను పరీక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ వైద్యధికారి భరత్ నారాయణ, గంటసాల వెంకటేశ్వర్లు, బి జె పి పట్టణ అధ్యక్షులు నరేంద్ర, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిపియంఓ శంకరయ్య, సూపర్ వైజర్ రాజారత్నం, అంగన్వాడీ సూపర్ వైజర్ చెల్లమ్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆద్యంతం ఆధ్యాత్మికం నవరాత్రి ఉత్సవాలు

## సర్వమంగళ స్వరూపిణి గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా దేవీ నవరాత్రు ఉత్స వాలు ఆద్యంతం ఆధ్యాత్మికంగా కొన సాగుతుండగా నాలుగవ రోజు సర్వమంగళ స్వరూపిణి గాయత్రీ దేవి అలంకారంలో వాసవి అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. నవ రాత్రుల్లో నాలుగవ రోజు ఆస్వియుజ శుద్ధ చవితి రోజున అమ్మవారి శాలలో కొలువైన వాసవి అమ్మవా రికి ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఉభయదారు లచే విశేష పూజల అనంతరం సాయంకాల సమయాన గాయత్రీ దేవి అలం కారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దైవశక్తులకే మూలాధారం ఈ గాయత్రీ మాత అని అటువంటి గాయత్రీ దేవి తనని ధ్యానిస్తూ తన సర్వ మంగళ స్వరూపాన్ని దర్శించుకునే భక్తుల ఇంట సిరిసంపదలకు లోటు కలగనీ యదని గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారిని పూజిస్తే చతుర్వేద పారాయణ ఫలితం కలుగుతుందని అమ్మవారి అలంకరణ విశ్లేషణను తెలియ జేశారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్త జనానికి ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలను వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘు అధ్యక్షులు శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘు సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, ఆవోపా మరియు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరులో శ్రీ ధనలక్ష్మి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో శ్రీ వాసవి కన్య కా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ ధన లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. గురువారం దసరా పండుగ సందర్భంగా నాలుగవ రోజు శ్రీ ధనల క్ష్మి అమ్మవారిగా కొలువుదీరిన వాసవి మాతను దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. మండల కేంద్ర మైన దువ్వూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఆర్యవైశ్యులతో పాటు ఇతర భక్తులు అందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, వాసవి కమిటీ సభ్యులు మహిళలు, ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహమూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు ఆధ్వ ర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. అందులో భాగంగా గురువారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తుల కు దర్శనం ఇచ్చిన అమ్మవారు. ఈ కార్య క్రమంలో సుంకు సురేష్, దుగ్గిశెట్టి వెంక టేశ్వర్లు, యాదాల్ల వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.



చెన్నూరులోని పడమటి వీధిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి గుడిలో నిర్వహిస్తున్న దశరా శరనవరాత్రి వేడుకలలో భాగంగా 4వ రోజు గాయత్రి దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర దేవస్థానం నందు తోట ఉత్సవం

## జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు.

## ప్రత్యేక పూలతో పండ్ల రకాలతో మహోత్సవంలో ఏర్పాటు చేసి చేసిన కమిటీ సభ్యులు



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** మధ్యాహ్న పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలిసియున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానమునందు నవరా త్రుల ఉత్సవాలు సందర్భంగా ఐదవ రోజు జగన్మోహిని అలంకారంలో తోట ఉత్సవ కార్యక్రమం నిర్వహించమని ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దు టూరు కిషోర్ కుమార్ అధ్యక్షులు దేవతి సురేంద్ర ఉపాధ్యక్షులు వడ్లపూడి నాగభూష ణం త్రివిధ లక్ష్మణరావు ఓబుల్ శెట్టిచిన్న సుబ్బరాయుడు జాయింట్ కార్యదర్శి చిప్పగిరి ఆంజనేయులు దేవతి సుధాకర్ వారి ఆధ్వర్యంలో తోట ఉత్సవ కార్య క్రమాన్ని అత్యంత శోభాయానంగా ఏర్పాటు చేసి వాటర్ ఫౌంటెన్ అదేవి ధంగా చూపులను ఆకట్టుకునే విధంగా నీటి కొలను విఘ్నేశ్వరుని ప్రతిష్టింప జేసిన దృశ్యం భక్తులను ఆకర్షించింది. ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా భద్రకాళి అమ్మవారిని జగన్మోహిని ప్రత్యేక పూలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఉత్సవ కార్యక్రమానికి ఉభయ దాతలు గా భాగ్యశ్రీ జూలర్స్ అధినేత యల్లనూరు వెంకటరమణ హేమమాలిని వారి కుమారుడు వెంకట మోహన్ మౌనిక ఆలయ కమిటీ వారుగౌరవ మర్యా దలతో ఆహ్వానించి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం వారిని వేద పండితులు ఆశీర్వచనాలతో పట్టు శాలవాతో సన్మానించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తోట ఉత్స వ కార్యక్రమంలోని అమ్మవారిని దర్శించుకునేందుకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక కార్యాచరణ రూపొం దించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అదేవిధంగా స్వామివారిని దర్శించు కునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి తోట ఉత్సవంలోని అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా చూడొచ్చా కార్యక్రమాన్ని తొలగించేందు కు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పురుషులు మహిళలు దర్శించేందుకు వస్తారని తెలుసుకున్న బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి ట్రాఫిక్ వల్ల భక్తులు ఇబ్బందులు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారని వీరభద్ర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారిని దర్శించు కొనేందుకు వచ్చిన భక్తులకు పులిహోర చక్కర పొంగలి ప్రసాదాలు దేవస్థానం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన వారు వీరభద్ర స్వామి ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతిసాయి అధ్యక్షుడు చిన్ని సత్యనారాయణ సాయి కార్తీక్ ఇమ్మడిశెట్టి హరి మనోజ్ నవీన్ సముద్రాల జాయింట్ కార్యదర్శి మిట్టా సాయికుమార్ చీదెల జగదీష్ ఓరుగంటి సాహష్ కొప్పురపు గురు అంకిత్ సముద్రాల సుబ్బారావు మిట్ట నితిన్ కుమార్ మరియు యువజన సంఘం సభ్యులు వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటకం కలగకుండా ప్రశాంత వాతావరణ ము అమ్మవారి దర్శించుకునేందుకు సహాయ సహకారాలు అందించినట్లు వీరభద్ర దేవస్థానం ఆర్యవైశ్య సంఘం కమిటీ ధన్యవాదాలుసభ్యులు తెలిపారు.

# శ్రీ ఈశ్వరీ దేవి మఠంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్స వములు జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠము మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమార స్వాముల వారు ఆధ్వ ర్యంలో గురువారం సుప్రభాత సేవ చతుర్ధ అఖండ స్థాపనము శ్రీచక్రా ర్చన – శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ కార్య క్రమానికి ఉభయ దాతలు అరటిపా ముల సుబ్రమణ్యాచారి సుశీల కందు కూరు, నెల్లూరు జిల్లా. రాలి మాల్యా ద్రి రామయ్య, శ్రీలత, కందుకూరు, నెల్లూరు జిల్లా. యడవల్లి రామయ్య వెంకట రమణ యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా. రాత్రి చతుర్ధ అఖండ స్థాపనము కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శనం , తీర్థ ప్రసాదాలను అందజేసినట్లు ,శ్రీ ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి బి.వి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# జయలక్ష్మీ దేవిగా వాసవిమాత

## భక్తులకు దర్శన భాగ్యం

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రుల సందర్భం గా వాసవి మాత, జయలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడిం చారు. గురువారం అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవిమాతకు ఐదు రకాల హారతులు, అర్చకుడు నారాయణ స్వామి వివిధ దేవతా అవతరాల్లో అలంకరణ చేసి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాసవిమాతకు విశేష పూజలు

## భరతమాత అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు..



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి (అమ్మవారిశాలలో) శరన్నవరాత్రుల నాలుగో రోజైన గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఉదయం నుంచి అమ్మవారికి పూజలు చేశారు, సాయంత్రం వాసవి మాత భరతమాత రూపంలో అలంకరించబడి భక్తులకు దర్శనమి చ్చారు, భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు..

# కాత్యాయని దేవి శివశక్తి స్వరూపిణి




కడప టౌన్,మేజర్ న్యూస్: దేవి నవరాత్రులలో కాత్యాయని దేవి మరొక అవతారమని, కాత్యాయని దేవి శివశక్తి స్వరూపిణి అని ఆంధ్ర–కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్చార్జ్ సీనియర్ రాజయోగిని బీకే గీత దీది అన్నారు. దసరా మహోత్సవంలో భాగంగా కడప ఓంశాంతి నగర్ సేవా కేంద్రం, ఓం నివాస్ భవనంలో గురువారం ప్రత్యేక పూజలు,కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చైతన్య దేవీల దివ్య దర్శనం యొక్క కార్యక్రమం వైభవముగా జరిగినది. మొదట చిన్నారులు తమ నృత్యంతో భక్తులను అలరించారు. అమ్మవారి వేషధారణలో చూపరులను కట్టిపడేశారు. రాజయోగిని బ్రహ్మకుమారి గీతా దీదీ విజయదశమి విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు బ్రహ్మ కుమారీలు ప్రదీప, ఈశ్వరి, నందిని అక్కయ్యలు, భక్తాదులు పాల్గొన్నారు.

# పిల్లలకు, మహిళలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ

## – ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ హేమలత

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పిల్లలకు, మహిళలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని మండల ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ హేమలత తెలిపారు. గురువారం దువ్వూరు మండలం ఇడమడక విలేజ్ హెల్త్ క్లినిక్ నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం వైద్యాధికారి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భగా డాక్టర్ హేమలత మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య హేమలత మాట్లాడుతూసంరక్షణ సేవల ద్వారా సాధికారత కల్పించే ఉద్దేశంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదని, కార్యక్రమంలో ప్రసూతి, చిన్న పిల్లలు, కంటి, ఈఎన్టీ, దంత, సైకియాట్రీ, డెర్మటాలజీల యందు వైద్య సేవలు అందించ బడతాయని,మహిళలకు హిమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణి మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చిన్నారులకు అవసరమైన




టీకాలు అందజేయడం జరుగుతుందనిఅలాగే పౌష్టికాహారం ప్రాధాన్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించబడుతుందని తెల్పడమైనది.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సి హెచ్ ఓ విజయ కుమారి,పి హెచ్ ఎన్ శాంతకుమారి, మరియు,ఐసిడిఎస్ సూపర్వైజర్ కళా వతి,సీ హెచ్ ఓస్, ఏ ఎన్ మ్స్,ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ డైరెక్టర్‌ను బద్వేల్ నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

## ఆర్యవైశ్య కార్పొరేషను డైరెక్టర్ వెంకటసుబ్బయ్య



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య వర్ధక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భముగా విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ నారాయణ భరత్ గుప్తా ఐఏఎస్ గారిని వారి చాంబర్ యందు ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలసి బద్వేల్ అమ్మవారి శాల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రుల మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావలసినదిగా బద్వేల్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపరిచిన సు బ్బారావు కార్యదర్శి ఉరిమి సుబ్బారావు ట్రెజరర్ భూపాలం నాగరాజా వర్తక సంఘం కమిటీ తరఫున ఆహ్వానించడం జరిగినదిఅని ఆయన తెలిపారు. ఆయన సానుకూలంగా స్పంది మీరు చూసుకొని తప్పనిసరిగా బద్వేల్ లో జరిగే నవరాత్రి ఉత్సవాలు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరెడ్డి పాల్గొని వారికి శాలువా కప్పి సత్కరించడం జరిగినది.

# సమస్యలను పరిష్కరించండి




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగర పాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ గురువారం మార్నింగ్ విజిట్ లో భాగంగా సౌత్ జోన్ పర్యటించారు, డివిజన్ నందు ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు, అక్కడ ప్రజలతో మమేకమై ప్రతీ రోజు చెత్తను సేకరిస్తున్నారా లేదా, కాలువలు శుభ్రం చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు, . అనంతరం పాలకొండ వద్ద నిర్వహించిన స్వచ్ఛత హి సేవ, లో భాగంగా మాస్ క్లీనింగ్ ప్రోగ్రామ్ లో రిమ్స్ అధికారులు, స్టూడెంట్స్ తో కలిసి క్లీనింగ్ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా చెట్లు నాటి పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రకృతిలో చెట్లు స్వచ్ఛమైన గాలిని ఇచ్చి ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెట్టు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. అనంతరం సంధ్య సర్కిల్ వద్ద ఉన్న అన్నా క్యాంటిన్ నందు సందర్శించారు. ఈస్ట్ జోన్ లోని 10, 11 డివిజన్ లను సంద ర్శించి గార్బేజ్ పాయింట్ నందు చెత్తను తొలగించిన వెంటనే ఆ ప్రాంతం లో బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, రాజా, లకు ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు శానిటరీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నిటిలో ఉత్తమమైన శక్తిని కలిగి ఉండాలి

## – ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** విధ్యార్థులు అన్నిటిలో ఉత్తమమైన శక్తిని కలిగి ఉండాలని, అప్పుడే అనుకున్న విజయాన్ని సాధించవచ్చని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. గురువారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్–2025 లో భాగంగా విద్యార్థులు అభివృద్ధి చేసిన వివిధ విభాగాల అప్లికేషన్లు ప్రదర్శించారు. దాదాపు 106 టీమ్ లు ప్రదర్శనలు చేయగా.. దీంట్లో 50 ఉత్తమ టీమ్ లుగా ఎంపిక చేశారు. ఎంపికైన టీమ్ లు జాతీయ స్థాయికి పంపనున్నారు. విధ్యార్థుల్లోని ఆవిష్కరణాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన శక్తి ఇటువంటి కార్యక్రమాల ద్వారా బహిర్గతం అవుతుందని, జాతీయ స్థాయిలో ఆర్జియూకేటీ ప్రతిష్టను మరింత పెంచుతుందని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఎస్పిఓసీ కోఆర్డినేటర్ ఉదయశ్రీ లు వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామం బైపాస్ రోడ్డు నందు కొలువై ఉన్న కొత్త చౌడేశ్వరి ఆలయంలో గురువారం నాలుగవ రోజు దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు అర్చకులు సుబ్రమణ్యం ఆలయ అర్చకులు సోమేశ్వర్లు చంద్ర ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. అనంతరం ఫిజియోథెరపీ సాయికుమార్ అశ్విని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వడిబియ్యం సమర్పించి మహిళల చేత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంకాల సమయాన చౌడేశ్వరి అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి అలంకారం లో భక్తుల కు కనువిందుగా దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకున్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బుల్లెట్ నారాయణ స్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

## స్వస్త్ నారి– స్వ శక్త్ పరివార్ అభియాన్ మెగా వైద్య శిబిరం.

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేష్ బాబు అన్నారు.స్వస్త్ నారి– స్వశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు వైద్యాధికారులు మాట్లాడుతూ దీర్ఘ కాలంగా ఉన్న పలు రకాల జబ్బులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగిందన్నారు.అలాగే డెంగ్యూ ,మలేరియా,చికెన్ గున్యా తదితర రోగాలకు పరీక్షించి అవసరమైతే కడప రిమ్సురలించి అక్కడ చికిత్స జరిగేటట్లు చూస్తామని వివరించారు.కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబంలోఅందరూ ఆరోగ్యవంతంగా ఉంటాయని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళలకు సంబంధించిన వ్యాధులలో మహిళలుకౌమార దశలో ఉన్న బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత పోషకాహారానికి సంబంధించిన సమాచారం గురించి వివరించారు.వీరిలో మధుమేహము,రక్తపోటు మరియు క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కలిగించారు.రక్తహీనత,క్షయ వ్యాధులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.ప్రసూతి మరియు శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు



చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వినయ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, నివేదిత, సౌమ్య, కృష్ణ చైతన్య, కల్పన,కే .లక్ష్మీనారాయణ,పవన్ కుమార్, విజయ్ కుమార్ ,ట్రైనీ డాక్టర్లు,టిడిపి మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,బిజెపి నాయకురాలు సరోజమ్మ,హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్య ,ఆశా వర్కర్లు,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎండీని కలిసిన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో గురువారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ రాష్ట్ర పూర్వ డి.జి.పి, ప్రస్తుత రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎం.డి సి.హెచ్ ద్వారకా తిరుమల రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు, ఈ సందర్భంగా పూర్వ డిజిపి మాట్లా డుతూ జిల్లా ప్రజలు సమస్యలు వెనువెంటనే పరిష్కరిస్తూ మంచి మన్ననులు పొందాలని ఆయనకు తెలిపారు,



## బీరం సుందర రామిరెడ్డికి ఘన నివాళి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలము తిమ్మారెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు బీరం సుందర రామిరెడ్డి బుధవారం సాయంత్రం స్వర్గస్తులైనారు. విషయము తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమములో పోరుమామిళ్ల మండల వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహన మిత్ర గడువును పొడిగించాలి

### షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలి

### ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి

**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** ఆటో కార్మికులకు పింఛన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వం ఫైన్ లు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 21, 31ని రద్దు చేయాలి. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రెటరీ కేసి. బాదుల్లా. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటిలు డిమాండ్ చేసారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఏవో గారికి వినతిపత్రం సమర్పించారు. గురువారం ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి. బాదుల్లా. ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వాహన మిత్ర 15 వేలు ఇస్తామని చెప్పారు. ఎన్నికల అప్పుడు లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్‌కు అన్నారు. ఇప్పుడేమో ఓనర్ కమ్ డ్రైవర్‌కి అంటున్నారు. రాష్ట్రమంతా పెద్ద ఎత్తున జరుగుతున్న ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని చల్లార్చడం కోసం ఈ వాహనమిత్ర అమలు చేస్తామన్నారు అయితే ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు 50 శాతం సబ్సిడీతో విద్య పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు పది లక్షల చంద్రన్న బీమా ద్వారా సహజ మరణానికి ఐదు లక్షలు ప్రమాదం మరణానికి డ్రైవర్ కుటుంబానికి 10 లక్షల పరిహారం ఇస్తామన్నారు. గత ప్రభుత్వం ఫైన్ లు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 21,31 రద్దు చేస్తామన్నారు. వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 50% తగ్గించాలన్నారు. సంక్షేమ బోర్డు నుండి 60 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్‌కు నెలకు 8,000 పెన్షన్ ఇవ్వాలి. ఆర్టీవో కార్యక్రమాలను ప్రవేట్ వారికి ఇవ్వకూడదు ప్రభుత్వమే




నిర్వహించాలన్నారు. ప్రైవేట్ ఫైనాన్సర్ల ఆగడాలు అరకట్టి ప్రభుత్వమే వాహనాలకు ఐదు శాతం వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. ఉచిత బస్సు వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు సంవత్సరానికి 30 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లింగన్న, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర ప్రధాన కార్యదర్శి నారాయణ. నగర అధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ రెడ్డయ్య, శంకర్ నాయక్, పీరయ్య, షేక్. కాదర్ వల్లి, కటార కృష్ణుడు, షేక్. మాబూహుషేన్,కేసిఆర్, ఎద్దుల గుర్రప్ప, ఆవుల శ్రీను, జే. సుబ్బరాయుడు, ఏ.భాష, జె. పవన్, శివరాం, క్రిష్ణా రెడ్డి, పెంచలయ్య, మల్లికార్జున, శ్రీను, రాజా, పీరుబాషా, నజీర్, చంద్ర, యస్.శ్రీనువాసులు, బి.రవి, హరి, వినోద్, జయరాముడు, పవన్, ప్రసన్న కుమార్, వెంకటసుబ్బయ్య, రామచంద్రుడు, నురుల్లాబేక్, సిరాజ్ బాషా, ఆచారి, అల్లాబాకాష్, ఇగ్బాల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయి

### స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేసిన టిడిపి కౌన్సిలర్ షాహిదా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు నాణ్యత కలిగిన రేషన్ సరఫరా పొందేందుకు, అక్రమాలు, అవినీతి కట్టడికి స్మార్ట్ రేషన్ కార్డులు ఎంతో దోహదపడతాయని 30 వ వార్డు టిడిపి కౌన్సిలర్ షాహిదా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక 30వ వార్డులో కౌన్సిలర్ షాహిదా, సిద్దయ్య, సచివాలయం సిబ్బంది నేతృత్వంలో ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాహిదా మాట్లాడుతూ ఏటీఎం కార్డు సైజులో, క్యూఆర్ కోడ్‌తో తయారైన ఈ స్మార్ట్ కార్డులు పూర్తిగా టెక్నాలజీ ఆధారంగా పని చేస్తాయని. కూటమి ప్రభుత్వం పాలనలో పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా ఇలాంటి శ్రేయస్కరమైన కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు.ప్రతి లబ్ధిదారునికి కుటుంబ సభ్యుల వివరాలు సహా పూర్తిస్థాయిలో కార్డులు ఇవ్వ డం జరిగింది. పేద ప్రజలకు నమ్మకాన్ని, సురక్షిత పాత్రికేయాన్ని కలిగిస్తుం దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్డు పరిధిలో తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో కూటమి నాయకులు మోపురి బాదులారెడ్డి అధికారులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్మార్ట్ రేషన్ కార్డు వల్ల రేషన్ సమాచారం నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో మన మొబైల్ లో తెలుసుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కలియుగ దైవం దర్శనానికి పాదయాత్ర



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నుండి తిరుమలకు బసిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శైలజ శ్రీ, ఆధ్వర్యంలో 20 మంది భక్తులు గురువారం తిరుమల పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లడం జరుగుతుందని, ఏడుకొండల వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో పాదయాత్ర సాగిస్తున్న భక్తులకు ఎటువంటి అలసట లేకుండా గోవింద నామస్మరణతో నాలుగైదు రోజులకు తిరుమల చేరుకుని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొ క్కులు చెల్లించి తిరిగి పులివెందులకు బయలుదేర రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి
### దువ్వూరు పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని 33వ ఒక దుకాణ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. గురువారం మైదుకూరు ఎమ్మెల్యేపుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరులోని 33వ చౌక దుకాణ పరిధిలో రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తారనితెలిపారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కోనేటి హరినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేష్ఠది ఆశీర్వాదం, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, శెట్టి నాగరాజు యాదవ్ , తాహిర్ హుస్సేన్, బందే ఖాన్, కె.నాగేశ్వరరావు జేష్ఠది సునీల్, మహబూబ్ షరీఫ్, టిడిపికార్యకర్తలు, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పీఎం స్వానిధి యోజన చిన్న వ్యాపారులకు ప్రోత్సాహం

### మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వీధి వ్యాపారస్తుల మెరుగైన జీవితాన్ని అందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం స్వానిధి యోజన చిన్న వ్యాపారస్తులకు ప్రోత్సాహం ఇస్తుందని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం కడప రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో లోక కళ్యాణ్ మేళా పథకము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం స్వానిది పథకము ద్వారా వీధి విక్రయదారులు చిన్న వ్యాపారులు చేసుకునే వారికి పీఎం స్వానిది లబ్ధిదారులకు వారి కుటుంబ సభ్యులకు ఈ పథకము ద్వారా రూ.15 వేలు నుంచి రూ.50 వేల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి విడత రూ. 10 వేలు రెండవ విడత రూ.20 వేలు మూడవ విడత రూ.50 వేలు పెంచినట్లు తెలిపారు. అర్హులైన వీధి విక్రయదారులు వీటిని సద్వినియం చేసుకోవాలని సూచించారు. రుణాలు పొందిని అర్హత గల నూతన లబ్ధిదారులు గుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇందుకు సంబంధించి మెప్మా కార్యాలయం నందు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత గల వారికి అర్హత మేరకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సంబంధిత బ్యాంక్ అధికారులను కోరారు. మున్సిపల్ కమిషనర్ శేష ఫణి మాట్లాడుతు వీధి విక్రయదారులు అధికముగా డిజిటల్ లావాదేవీలు (యూపీఐ) వాడడం ద్వారా క్యాష్ బ్యాక్ కూడా వస్తుందని తెలియజే



శారు. ప్రతి ఒక చిరు వ్యాపారస్తులు పీఎం స్వానిది నమోదు క్రింద నమోదు కావాలని సిబ్బందికి సూచించారు. అతి తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సురక్ష బీమా యోజన అందరూ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ రామారావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, డిసిసి బ్యాంక్ మేనేజర్ షకీలా భాను, ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి హెల్త్ సూపర్వైజర్ ఓబులేసు వివిధ బ్యాంకు మేనేజర్లు, మెప్మా టిఎంసి నాగేంద్ర, మెప్మా సీఈవోలు హరిత, వసంత్ కుమార్ లతోపాటు వీధి విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025

# విమానాశ్రయ అభివృద్ధికి చర్యలు

### అన్నిరకాల భద్రతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి
### కడప ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన పనుల పురోగతిపై సమీక్షా సమావేశం

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

కడప విమానాశ్రయ అభివృద్ధిలో బాగంగా నిబంధనలకు లోబడి..కడప ఎయిర్ పోర్ట్ నూతన భవన నిర్మాణ పనులను చేపట్టేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్‌లో జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, తోకలిసి.. కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సేఫ్టీ, సెక్యూరిటి కు సంబంధించిన పలు విషయాలను, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించడంలో భాగంగా నిరంతర నీటి సదుపాయం, మెరుగైన రోడ్లను ఏర్పాటు చేస్తూ విమానాశ్రయ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై కమిటీ చర్చించింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా.. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్,బి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందన్నారు. పర్యావరణ, అటవీ శాఖ అనుమతులను పరిశీలించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు.. అవసరమైన అన్ని రకాల చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. విమానాశ్రయంలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలను కల్పించాలని,



విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విమానాశ్రయ ప్రాంగణంలో భద్రతా భద్రతా చర్యలను పెంపొందించాలని, చుట్టుపక్కల ఎటువంటి చెత్త లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించుకుని.. ఎయిర్ పోర్టు పరిసరాల్లో ఎలాంటి అనధికారిక చర్యలు కానీ, భద్రతకు భంగం వాటిల్లే సంఘటనలు కానీ, నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే చర్యలు కానీ చోటు చేసుకోకుండా రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో నూతన డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయం డైరెక్టర్, కమిటీ కన్వీనర్ సుజిత్ కుమార్ పొద్దర్,మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్వీన్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ రమణ, అగ్నిమాపక అధికారి ధర్మారావు, ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్,తిరుమల మురగన్,ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్మన్ లాంగ్వేజ్ ప్రాముఖ్యతపై విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్ కుమార్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జర్మన్ లాంగ్వేజ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రత్యక్షంగా కలసి ముచ్చటించారు. జర్మన్ భాష ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అవకాశాలు కలిగిన భాషలలో ఒకటి అని పేర్కొన్నారు.నర్సింగ్ రంగంలో ముఖ్యంగా జర్మనీ దేశంలో ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉన్నాయని, అక్కడి ఆసుపత్రులు, హెల్త్ కేర్ సెంటర్లు నైపుణ్యమున్న నర్సింగ్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నాయని వివరించారు.జర్మన్ లాంగ్వేజ్ సర్టిఫికేషన్ పొందిన విద్యార్థులకు జర్మనీ సహా యూరప్ దేశాలలో మంచి స్థాయిలో ఉద్యోగాలు లభిస్తున్నాయని, దీంతో పాటు గౌరవప్రదమైన జీతభత్యాలు లభిస్తాయని చెప్పారు.ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కెరీర్ నిర్మించుకునే అవకాశం పొందుతారని అన్నారు.విద్యార్థులు ఇలాంటి శిక్షణ అవకాశాలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆందోళన




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత విద్యా సంవత్సరంలో ఆర్ సిఎం ఎయిడెడ్ ఉపాధ్యాయల పోస్టు భర్తీలో అక్రమాలు పై జిల్లా కలెక్టర్,రాయలసీమ పశ్చిమ ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,ఎంవి రామచంద్రారెడ్డిలు స్పందించాలని ఈ అక్రమాల్లో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ ను రాష్ట్ర ప్రభుత్వంకు సరెండర్ చేయాలని కోరతూ గురవారం విద్యార్థి యువజన ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో కడప నగరంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా జేఎసి చైర్మన్ ఆర్.యున్.రాజా,వైస్ చైర్మన్ ఎం.అంకన్నలు మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం ఆర్ సిఎం ఎయిడెడ్ ఉపాధ్యాయల పోస్టు నియమాకాలు జరిగాయిని, విద్యార్థులు లేని పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయించుకొని విద్యాశాఖ అధికారులు ఇచ్చిన నియామకాల్లో ఒక్కచోట విధులు నిర్వహించాల్సి ఉండగా మరోచోట డయాసిస్ యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు విధులు నిర్వహిస్తున్నారని అలాగే హిందూ మతం నుండి క్రైస్తవ మతంలోనికి మతమార్పిడి చేసి బోగస్ సర్టిఫికెట్లు సమర్పించి ఎయిడెడ్ ఉపాధ్యాయులుగా నియమించారన్నారు.ఆర్.సి.యంలో కొనసాగుతున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ జాన్సన్ చెట్టూరు, డయాసిస్ కోశాధికారి ఫాస్టర్ సంబటూరు సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ బాలరాజు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంబటూరు రవీంద్రబాబులు కలిసి ప్రస్తుత పని చేస్తున్న విద్యాశాఖధికారులు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, గత డీఈవోలు అనురాధ మీనాక్షిలు కోట్లాది రూపాయలుకు అక్రమాలకు పాల్పడ్డానున్నారు. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడ్డారన్నారు.కావున జిల్లా కలెక్టర్ రాయలసీమ పశ్చిమ ఎమ్మెల్సీలు స్పందించి ఆర్ సిఎం ఎయిడెడ్ ఉపాధ్యాయల పోస్టుల అక్రమాల పై స్పందించాలని డిమాండ్ చేశారు.

## లింగాలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని స్థానిక ఎగువ లింగాల గ్రామంలో లింగాల మండల టిడిపి సీనియర్ నాయకుడు దేవి రెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ ఈశ్వరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ యాదవ్, కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అమర్ నాథ్ యాదవ్, నవీన్ కుమార్ టీడీపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జడ్పీటిసి మారెడ్డి లతారెడ్డి స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలం, నలపురెడ్డిపల్లెలో గురువారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, త్వరితగతిన రేషన్ సరుకులు పొందే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలందరికీ అండగా ఉంటుంది. ఈ సందర్భంగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, నంద్యాల జయరామిరెడ్డి ,యోగానంద రెడ్డి బాబు రెడ్డి,పుష్పగిరి స్కూల్ చైర్మన్ ఓబుళ రెడ్డి మస్తాన్,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## స్థానిక ప్రజాప్రతితులకు, మండల అధికారులకు శిక్షణ కార్యక్రమం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని, ఎంపీపీ , జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ డి పి ఆర్ సి, జిల్లా పరిషత్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో తప్పకుండా స్థానిక ప్రజాప్రతినిధులు , పంచాయతీ స్థాయి అధికారులు హాజరు కావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైె వారు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు నమోదైన ఫోన్ నెంబర్ తీసుకురావాలని ఆయన తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఆదిత్యరెడ్డి

### వైఎస్ఆర్సిపిని బలోపేతం చేయండి.
### మంచి రోజులు వస్తాయి ధైర్యంగా ఉండండి అంటూ జగన్ భరోసా



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** గురువారం తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఆయన తనయుడు బద్వేలు నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగితెలుసుకొని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. పార్టీ బలోపేతం కోసం ఆదిత్యరెడ్డి ని మరింత కృషి చేయాలని సూచించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ, కార్యకర్తలపై పెడుతున్న కష్టాలను ఎదుర్కొంటూ పోరాడుతున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డిని జగన్మోహన్ రెడ్డి అభినందించారు. 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

## పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పండిట్ దీన్ దయాల్ జి జయంతి సందర్భంగా గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఒకటవ పట్టణం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీలు చెన్న మోహన్ కుమార్ ముత్యాల శ్రీ శ్రీ, పట్టణ కార్యదర్శి హరికృష్ణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు నలదిమ్మి కుమారి పట్టణ ఉపాధ్యక్షురాలు ప్రసన్న గారు, సేవ పక్కవాడు కోకన్వీనర్ అఖిల యాదవ్ సీనియర్ నాయకులు శివ నాగిరెడ్డి గిరి వెంకటరమణ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశు, శ్రీనివాసుల రెడ్డి మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాళ్



కడప టౌన్, మేజర్‌న్యూస్: భారతీయ జనసంఘ్‌ను ఆదర్శవంతమైన రాజకీయ పార్టీగా రూపొందించిన జాతీయ నాయకులు,నమ్మిన సిద్ధాంతం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఆధునిక దధీచి మహర్షి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 109 వ జయంతిని బిజెపి జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా హాజరైన శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు పోతుగుంట మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బిజెపి ఐటి సెల్ జిల్లా కన్వీనర్ మోరే ప్రకాష్ రావు, మహిళా నాయకురాలు చేపూరి శారద, పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపండి



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు గ్రామ పంచాయితీలో పశువుల ఆసుపత్రి కి గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడం వల్ల వర్షా కాలం వస్తే మొత్తం నీళ్ళు అక్కడే నిల బడి పోయి రావడానికి, పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంది. అనారోగ్యంగా ఉండే పశువులను హాస్పిటల్‌కి తీసుకొని వచ్చే వాళ్ళు మరియు హాస్పిటల్ సిబ్బందికి చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున రోడ్ మార్గాన్ని అభివృద్ధి చేయాలని చేయాలని గ్రామ ప్రజలు కోరారు .కలసపాడు మండల కేంద్రం అయినందున చాలా గ్రామాల నుంచి ప్రజలు వచ్చి పోయేవారికి అత్యవసర పరిస్థితులలో మల, మూత్ర విసర్జన చేయాలి అంటే చాలా ఇబ్బందిగా ఉంది. గ్రామములో పబ్లిక్ టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలని కోరుచున్నాము.ఎన్నో సంవత్సరాలుగా హిందూ స్మశాన వాటికకు ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్ దగ్గరి నుండి క్రిందికి వెళ్ళడానికి రహదారి మార్గం సరిగ్గా లేదు. దానికి సంబంధించి సిసి రోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలు వాపోయారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం జొండ్లవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్త ఆవుల శంకర్ రెడ్డి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై బెంగళూరులో చికిత్స పొందుతూ జండ్లవరానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి జొండ్లవరం చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండి తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల ఉపాధ్యక్షులు ఊటుకూరు రఘురామిరెడ్డి, కడప బీసీ సెల్ అధ్యక్షులు నేట్లపల్లి శివరామ్, ముత్యాల ఎల్లారెడ్డి, నరసింహారెడ్డి, యర్రబల్లె ఎంపీటీసీ దశరథ రామిరెడ్డి మరియు ప్రజలు పాల్గొన్నారు,

# సామాజిక రుగ్మతలను తొలగించాలి

**దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు**

**జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీవ్ సమావేశంలో జేసీ అదితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**




కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్.. సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జేసీ అదితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లతోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.

**సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి..**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు.. బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జేసీ, ఎస్పీలు వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, డిఎస్పీలు వెంకటేశ్వర్లు (కడప), భావన (ప్రొద్దుటూరు), మురళి (పులివెందుల), రాజేశ్వర్ రెడ్డి (మైదుకూరు), ఎస్సి కార్పొరేషన్ ఈడి %డ% డీఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి,, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు బాలాజీ, శ్యాం సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ నాయుడును సన్మానించిన మోరే ప్రకాష్



కడప టౌన్, మేజర్‌న్యూస్: శ్రీశైలం దేవస్థానం చైర్మన్‌గా నియమితులై మొదటి సారిగా కడప కు విచ్చేసిన పోతుగుంట రమేష్ నాయుడును బిజెపి ఐటి సెల్ జిల్లా కన్వీనర్ మోరే ప్రకాష్ రావు ఘనంగా సన్మానించారు. పూల బుకే అందజేసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలలో పాల్గొనేందుకు రమేష్ నాయుడు రావడం సంతోషక రమన్నారు. పార్టీకి ఆయన విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పదవి వచ్చిందని తెలిపారు. కష్టపడి పని చేసే వారికి బిజెపిలో పదవులు వాటంతట అవే వస్తాయని ఆయన అన్నారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేసి జిల్లాలో బిజెపిని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## ప్రభుత్వ సహాయ న్యాయవాది జ్వాలా నరసింహ శర్మను సన్మానించిన రెడ్యం,



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా పనిచేస్తూ గురువారం పదవి కాలం ముగియడంతో గురువారం మధ్యాహ్నం వెల్లాల జ్వాలా నరసింహ శర్మకు కోర్ట్ ఆవరణంలో సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి జ్వాలా నరసింహ శర్మను, ఆయన సతీమణి న్యాయవాది శ్రీమతి వెల్లాల అనురాధ లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ... నా చిరకాల మిత్రుడు జ్వాలా తన పదవీకాలంలో, తన వృత్తిలో నీతి, నిజాయితీ, నిక్కచ్చిగా పనిచేశారని కితాబిచ్చారు.



బద్వేల్ పట్నంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాలలో పార్వతి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



బద్వేల్ పట్టణంలో మహాలక్ష్మి దేవస్థానంలో నాలుగవ రోజు గజలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



బద్వేల్ పట్టణంలో శ్రీ కోదండ స్వామి దేవస్థానం లో దసరా ఉత్సవాలు సందర్భంగా నాలుగవ రోజు వామనవతారము అలంకారం.

## అమగంపల్లి చౌక దుకాణం పరిధిలో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



బద్వేల్ (కాశినాయన), మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టినస్మార్ట్ రేషన్ కార్డులు డీలర్లతో కలిసి సచివాలయం ఉద్యోగులు గురువారం కాశినా యనమండలం అమగంపల్లి చౌక దుకాణం పరిధిలోని లబ్దిదారులకు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, నరసాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ మురికూటి గురివిరెడ్డి (బంగారుగురి విరెడ్డి), కోడూరు మారారెడ్డి,ముడుమాల పుల్లయ్య,గురయ్య,కమలనాభుడు,లలిత సుబ్బారెడ్డి,లూకయ్యల చేతుల మీదుగాపంపిణీచేశారు. ఈసందర్భంగాగురివిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుపేదప్రజలకునిత్యా వసర వస్తువులు చౌక దుకాణాలు ద్వారా సమస్యలులేకుండాసులభంగాపొందేందుకు వీలుగా స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన చేశారన్నారు. రేషన్ షాపులదగ్గరగంట ల తరబడి ఉండకుండా నిమిషాల్లోనే నిత్యావసర వస్తువులు పంపిణీ జరిగేలా అందుబాటులోకి తెచ్చారన్నారు. అందరూ వీటిని జాగ్రత్తగా ఉంచుకొని నిత్యావసరవస్తువులను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, బాలస్వామి, సుబ్బారాయుడు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ ఫార్మసిస్ట్ డే




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఫార్మసీ డే సందర్భంగా చీఫ్ గెస్ట్ డా!సిద్దయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించాడు ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్ నుండి ఏడు రోడ్ల వరకు నిర్వహించి. అనంతరం హెూమియోపతి డా.మాధవరెడ్డి హాస్పిటల్ దగ్గర మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. చీఫ్ గెస్ట్ డా. సిద్దయ్య మాట్లాడుతూ ప్రపంచ మంతటా ఈ వరల్డ్ ఫార్మసిస్ట్ డే జరుపుకొంటుంది. ఫార్మసిస్టుల ఐక్యతకు నిదర్శనం,, అందరు సమిష్టిగా ఇలాగే ప్రజా సేవకు అంకితం కావాలని,, ఫార్మసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమం అభినందనీయమన్నారు. ఫార్మసీ సంక్షేమ సంఘం ఫౌండర్, చైర్మన్ సురేష్,ఫార్మసిస్టుల కోసం, ఫార్మసీ వ్యవస్థ కోసం పడుతున్న కష్టం వర్ణనా తీతం అనికొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉమామహేశ్వరరావు, కోట. సుబ్బారావు, బాలకృష్ణ, రాధాకృష్ణ, బద్వేల్ సుబ్బారెడ్డి, మూర్తి, మస్తాన్, సాయి ప్రసాద్, సుధాకర్, చలపతి,తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వీడి ఆడమ్స్ ఈ బైక్ వినియోగించి ఆదాయం పొందాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ అపోహలు వీడి ఆడమ్స్ ఈ బైక్ వినియోగించి ఆదాయం పొందాలని ఆడమ్స్ ఈ బైక్ కంపెనీ ప్రతినిధి శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఆర్ అండ్ బి బిల్డింగ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆడమ్స్ ఈ బైక్ షోరూమ్ ప్రొద్దుటూరు ఫ్రాంచైజీ మహమ్మద్ కియా ఈ బైక్ షోరూమ్ ను ఆయన స్థానిక డీలర్ మహబూబ్ బాషా తో కలిసి ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ తమ కంపెనీ బైక్ తయారీలో లిథియం అయాన్ బ్యాటరీ వాడినందున పేలే అవకాశాలు తక్కువగా వున్నాయని, కేవలం తక్కువ ధరలో వచ్చే బైక్ లు నాసిరకం బ్యాటరీ వాడినందున అధికంగా పెలుడుకు గురయ్యే అవకాశం వుందని వివరించారు. తమ కంపెనీ బైక్ కొనుగోలు చేసే ప్రతి వినియోగదారునికి బైక్ తో పాటు ఆదాయం పొందే మార్గం చూపుతోందని, బ్రాంచిని సంప్రదించి పూర్తి వివరాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యం

### డాక్టర్ మహినూర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్రసాని సుబ్బమ్మ



**కమలాపురం, మేజర్‌న్యూస్:** మహిళలు,పిల్లల ఆరోగ్యన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపడుతుంది అని పెద్ద చెప్పలి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మహినూర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆరోగ్య కేంద్ర శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రసూతి,చిన్న పిల్లలు,కంటి,ఈ ఎన్ టి, దంత,సైక్రియాట్రి, డెర్మటాలజీల యందు వైద్య సేవలు అందించబడతాయని మహిళలకు హిమోగ్లోబిన్ స్థాయి, మధు మెహం, కాన్సర్, టీబి,స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణీ మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్నారులకు అవసరమైన టీకాలు అందజేయడం జరుగుతుంది అని అలాగే పౌష్టికహారం ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహనా కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంపొందించి, ఔత్సాహిక రైతులకు అవసరమైన వనరులను సమకూర్చాల్సిన అవసరం ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం (ఏపీ సీఎన్ఎఫ్) కార్యక్రమం జిల్లాలో అమలు తీరు, విస్తరణపై.. జిల్లా వ్యవసాయ, ప్రకృతి వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి, సంప్రదాయ వ్యవసాయ సాగు, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రంలోనే ప్రత్యేక దృష్టి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం మేరకు.. ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ సహాయకులు, వ్యవసాయ ధికారులు, వికాలేజ్ హార్టికల్చర్ సహాయకులు, హార్టికల్చర్ అధికారులు పూర్తి బాధ్యతలు నిర్వహించాలన్నారు. సంప్రదాయ వ్యవసాయ సాగు పద్ధతులను అమలు చేసేందుకు.. ఆయా గ్రామాలను యూనిట్లుగా తీసుకుని.. వివోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను ఈ ప్రక్రియలో బాగా స్వామ్యం చేయాలన్నారు. టార్గెట్లు నిర్ణయించుకుని అన్ని యూనిట్ల మంజూరు పూర్తి చేసి.. జిల్లా లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. ఇందుకోసం ఆయా విభాగాల అధికారులు అవసరమైన ఆబ్జెక్ట్స్ ను తయారు చేసి సమర్పించాలన్నారు. జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో లేదా పాఠశాలల్లో... న్యూట్రీగార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు. సంబందిత అంగన్వాడీ ఆయాలలో సంబందిత అంగన్వాడీ సిబ్బందితో.. అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి.. నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అంతే కాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా.. న్యూట్రీ గార్డెన్లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రొసీడింగ్స్ తయారు చేయలన్నారు. ఈ సమావేశంలో ఎపి సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిపాల్గొన్నారు.

## నీలాపురం పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### నీలాపురం గ్రామ టిడిపి అధ్యక్షులు ముడుమాల బాలిరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చిందని నీలాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముడుమాల బాలిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు నీలాపురం గ్రామంలో ముడుమాల బాలిరెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులు రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఉచితంగా రేషన్ పొందే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అన్నారు. కావున గ్రామ ప్రజలందరూ స్మార్ట్ రైస్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ముడుమాల బాలిరెడ్డి, శ్రీ కోన వల్లభరాయ స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ గాలి సూర్యనారాయణ రెడ్డి,గోరంట్ల రాఘవయాదవ్, నారబోయిన నరసింహులు, పిల్లి శివ, డీలర్, టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు

### ప్రొద్దుటూరుకు చెందిన వారికి నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఏపీ రాజధాని అమరావతిలో నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకున్న వారికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా టాప్ 20 లో నిలిచిన వారికి సీఎం చంద్రబాబు గారు ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించగా మిగిలిన వారికి జిల్లాల వారీగా అధికారులు, ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురికి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి నియామక పత్రాలను అందించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యా రంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఎంతో సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా సీఎం చంద్రబాబు చేసిన కృషిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యులు కావాలని సూచించారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ప్రజలకు ఎంతో ఉపయోగం

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని 33వ ఒక దుకాణ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. గురువారం మైదుకూరు ఎమ్మెల్యేపుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరులోని 33వ చౌక దుకాణ పరిధిలో రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసిన మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి ఇన్చార్జి పాపినేని రాంబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తారనితెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కోనేటి హరినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేష్ఠది ఆశీర్వాదం, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, శెట్టి నాగరాజు యాదవ్ , తాహిర్ హుస్సేన్, బందే ఖాన్, కె.నాగేశ్వరరావు జేష్ఠది సునీల్, మహబూబ్ షరీఫ్, టిడిపికార్యకర్తలు, రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.